ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -260 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 25 జూలై 2025

## బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన మిథున్‌రెడ్డి



విజయవాడ:**జూలై 24ఆంధ్ర ప్రగతి**

వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి లాయర్లు ఏసీబీ కోర్టులో ఇవాళ (గురువారం జులై 24) బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. లిక్కర్ స్కాం కేసులో ఏ4గా ఉన్నారు మిథున్‌రెడ్డి. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఆయన ఉన్నారు.కాగా, లిక్కర్ స్కాం కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లని వాయిదా వేసింది ఏసీబీ కోర్టు. ఈ కేసులో ఏ31 ధనుంజయ రెడ్డి, ఏ32 కృష్ణ మోహన్‌రెడ్డి, ఏ33 బాలాజీ గోవిందప్ప బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. కౌంటర్ దాఖలు చేయాలని సిట్‌కు ఆదేశాలు జారీ చేశారు న్యాయమూర్తి. మిగతాది 2లో...



## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

2లో.

ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రుల సంతకాలు

బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ

# రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం

**నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం**

- ఎపిలో పెట్టుబడుల వెల్లువ
- రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం
- ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్,
- డ్రోన్,ఆటోమొబైల్స్ రంగాల్లో పెట్టుబడులు
- క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ
- స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం రాక
- పలు సంస్థలకు భూ కేటాయింపులకు నిర్ణయం
- నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు
- వివరాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి



అమరావతి, **జూలై 24ఆంధ్ర ప్రగతి**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర పడింది.. లిక్కర్ కేసు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకి కౌంటర్లు, సుపరిపాలన తొలి అడుగుపై చర్చించింది. మొత్తంగా 42 అజెండా అంశాలపై కేబినెట్‌లో చర్చ సాగింది.. ఎల్ఆర్ఎస్‌కు



ఆమోదం తెలిపిన కేబినెట్.. ఎస్ఐపిబి ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. సీఆర్డీఏ ప్రతిపాదనలకు సంబంధించి చర్చించి ఆమోదం తెలిపింది మంత్రివర్గం.. నాలా చట్ట సవరణకు సంబంధించి చర్చించి.. ఆమోదం తెలిపారు.. ఇక, పలు సంస్థలకు భూ కేటాయింపుపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు.. మిగతాది 2లో...

## భారత టెక్కీలను దూరం పెట్టండి

**అమెరికన్లకు ఉద్యోగాలపై ఫోకస్ పెట్టాలి**

**గూటుల్, మైక్రోసాఫ్ట్‌లకు ట్రంప్ సూచన**

వాషింగ్టన్, **జూలై 24ఆంధ్ర ప్రగతి** గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు.

మిగతాది 2లో...



## మీ ఆశీర్వాదాలతో..

**మరింత ఉత్సాహంగా ప్రజా సేవలో పాల్గొంటా : కేటీఆర్**

తెలంగాణ భవన్‌లో ఘనంగా జన్మదిన వేడుకలు



2లో.

## దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

- రాహుల్ హామీ మేరకు పకడ్బందీగీ సర్వే
- రాహుల్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్రం
- జనగణనతో పాటు కుటగణనకు సర్కార్ నిర్ణయం
- బిసికోటా ఆమోదించేలా కేంద్రంపై పోరాటం
- మీరు పార్లమెంట్‌లో ..జంతర్‌మంతర్ వద్దమా పోరాటం
- తెలంగాణ కులగణనపై సిఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- మోడీ ఒరిజినలో బీసి కాదు...
- కన్వర్టెడ్ అంటూ రేవంత్ సంచలన వ్యాఖ్యలు




## మద్యం కేసులో నిజాలు వెలికి తీయాలి

**ఎంతగా అవినీతి జరిగిందో తేల్చాలి**

**-సిట్ విచారణపై షర్మిల తీవ్ర అసహనం**



## బంగాళాఖాతంలో అల్పపీడనం



2లో.

## దేశంలోనే అత్యుత్తమంగా జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు!

- మంగళగిరిలో టాప్-20 జ్యుయలరీ సంస్థల యూనిట్లు స్థాపించేలా చర్యలు
- ప్రతిఏటా 4 వేల మందికి శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ
- అధికారులతో యంత్రి నారా లోకేశ్ సమీక్ష




అమరావతి, **జూలై 24ఆంధ్ర ప్రగతి** -దేశంలో అత్యుత్తమ మోడల్ తో మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు నిర్మాణంచేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుపై అధికారులతో మంత్రి సమీక్షించారు. మిగతాది 2లో...

## 26 నుంచి సింగపూర్ లో సీఎం చంద్రబాబు పర్యటన

**బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడమే లక్ష్యం**

అమరావతి,**జూలై 24ఆంధ్ర ప్రగతి**



ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31వ తేదీ వరకు 6 రోజుల పాటు ఆయన సింగపూర్ లో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం... రెండో విదేశీ పర్యటనగా సింగపూర్ కు వెళుతున్నారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజెనెస్ విధానాలను వివరించి పెట్టుబడుదారులను ఆహ్వానించనున్నారు.

# భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

## బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ

లండన్, **జూలై 24ఆంధ్ర ప్రగతి** భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ- వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీ-లు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు- చేస్తున్నాయి. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు.ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... అదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. స్టార్మర్ భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఇదిలావుంటే బ్రిటన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఎఫ్‌టీ-ఏపై సంతకాల అనంతరం ఇరుదేశాల నేతల ఉమ్మడి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర పరిణామం చోటు-చేసుకుంది. (?

# దేశంలోనే అత్యుత్తమంగా జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు!

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో ఏర్పాటు చేయబోతున్న జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందులో ఆభరణాల తయారీలో ప్రపంచస్థాయి శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో టాప్ 20 ఆభరణాల తయారీసంస్థలు మంగళగిరి పార్కులో తయారీ యూనిట్లు, రిటైల్ షాపులు స్థాపించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఉడిపిలోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ జెమ్స్ అండ్ జ్యుయలరీ (ఐఐజీజే) పనితీరును అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. దీనిపై స్కిల్ డెవలప్ మెంట్ సీఈవో గణేశ్ కుమార్ స్పందిస్తూ త్వరలో ఏర్పాటుచేసే కామన్ ఫెసిలిటీ సెంటర్ మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా ప్రతిఏటా 4 వేలమందికి అధునాతన ఆభరణాల తయారీలో శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పార్కులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఈఓ), కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్ సీ), ఇండస్ట్రియల్ జోన్, కమర్షియల్ అండ్ రిటైల్ జోన్, మ్యానుఫాక్చరింగ్ జోన్, రెసిడెన్షియల్ జోన్, ఇన్ ఫ్రా జోన్ అంతర్భాగాలు ఉంటాయని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో యువతకు నైపుణ్యశిక్షణ అందించే మోడల్ కెరీర్ సెంటర్ (ఎంసీసీ) కూడా త్వరితగతిన ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ఎంసీసీ ద్వారా కెరీర్ కోచింగ్, జాబ్ మ్యాచింగ్, స్కిల్ అప్ గ్రేడేషన్, ఎంప్లాయర్ ఎంగేజ్ మెంట్ చేపట్టాలని అన్నారు. మంగళగిరిలో ఇప్పటివరకు చేపట్టిన 3 జాబ్ ఫెయిర్లకు 1,170మంది యువకులు హాజరుకాగా, 453 మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు తెలిపారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ... ఇకపై ప్రతినెలా జాబ్ ఫెయిర్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, యువతకు నూరుశాతం ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో పనిచేయాలని ఆదేశించారు.

# భారత టెక్కీలను దూరం పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు- చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు- తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టు-బడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు. అమెరికాలో ఉదారమైన ప్రయోజనాలను పొందుతూ చైనాలో కర్మాగారాలను నిర్మిస్తున్నాయని అమెరికా దిగ్గజ కంపెనీలపై ట్రంప్ మండిపడ్డారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా కొన్ని కంపెనీలు అక్కడ భారత్ నుంచి ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలో తమ పరిశ్రమలను నిర్మించడం, అక్కడ భారత్ కు చెందిన కార్మికులను నియమించుకోవడం ద్వారా సదరు అమెరికా కంపెనీలు అమెరికన్ల విశ్వాసాన్ని కోల్పోయాయని అన్నారు. తన హయాంలో ఇక ఆ రోజులు ముగిసిపోయినట్టేనని చెప్పిన ట్రంప్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో గెలవడానికి దేశభక్తి కావాలన్నారు. ఏఐ రంగంలో అమెరికాను మొదటి స్థానంలో ఉంచాలని టెక్ కంపెనీలను ట్రంప్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో విజయం సాధించడానికి సిలికాన్ వ్యాలీ లోపల, వెలుపల కొత్త దేశభక్తి, జాతీయ విధేయత అవసరమని ట్రంప్ సూచించారు. అమెరికా టెక్ పరిశ్రమ చాలా కాలం వరకు రాడికల్ గ్లోబలిజాన్ని అనుసరించిందని.. ఇది మిలియన్ల మంది అమెరికన్లకు అపనమ్మకాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా వైట్ హౌస్ యాక్షన్ ఎ÷-లాన్ సహా కృత్రిమ మేధకు సంబంధించిన మూడు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికా కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లూప్రింట్ ను విడుదల చేశారు. కీలక సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో పర్యావరణ నిబంధనలను సడలించడం, మిత్రదేశాలకు కృత్రిమ మేధ ఎగుమతులను విస్తరించడం లక్ష్యంగా ఈ కొత్త కృత్రిమ మేధ బ్లూప్రింట్ ను ట్రంప్ విడుదల చేశారు. 21వ శతాబ్దాన్ని.. ఏఐ నిర్వచించే పోరాటంగా అభివర్ణించిన ట్రంప్.. చైనాతో సాంకేతిక ఆయుధ పోటీని వివరిస్తూ ఈ ప్రణాళికను విడుదల చేశారు.

# బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన మిథున్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

తదుపరి విచారణ ఈ నెల(జులై) 29వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది.

మరోవైపు.. మద్యం ముడుపుల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. శ్రావణి డిస్టిలరీస్ డైరెక్టర్ చంద్రారెడ్డికి నోటీసులు పంపించారు ఈడీ అధికారులు. చట్టం కింద కేసు దర్యాప్తు చేస్తున్నారు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్. ఈ నెల (జులై) 28వ తేదీ ఉదయం 10:30 గంటలకు హైదరాబాద్‌లోని తమ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఆంధ్రా గోల్డ్ బ్రాండ్ పేరిట భారీగా మద్యం తయారీ చేసినట్లు గుర్తించారు.ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ నుంచి ఆంధ్రా గోల్డ్ బ్రాండ్ భారీగా కొనుగోళ్లు చేసినట్లు అధికారుల విచారణలో తేలింది. ఇప్పటికే సిట్, ఈడీ అధికారులు మద్యం కేసుకు సంబంధించి పూర్తి సమాచారం సేకరించారు. ఇక వరుసగా దర్యాప్తు ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే సిట్ ప్రిలిమినరీ చార్జిషీట్ వేయడంతో ఇక దర్యాప్తు ప్రారంభించాలని ఈడీ అధికారులు తుది నిర్ణయం తీసుకున్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

విశాఖపట్టణం,**జూలై 24ఆంధ్ర ప్రగతి** ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. విఫా తుఫాన్ అవశేషం కావడంతో బలపడుతుందని ఐఎండీ అంచనా వేసింది. 7.5కి.మీ వరకు అల్పపీడనం వ్యాపించింది. ఛత్తీస్‌ఘడ్ మీదుగా ద్రోణి, మరో ఉపరితల ఆవర్తనం ఆవరించింది. వచ్చే రెండు రోజులు ఏపీలో విస్తారంగా వర్షాలు కురుస్తాయి. పలుచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. తీరం వెంబడి గరిష్టంగా 60కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయి. పోర్టుల్లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. ఇదిలా ఉండగా.. భారీ వర్షాలు కురిస్తాయి కాబట్టి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరని హెచ్చరించారు. నీరు, కరెంటు- రెండూ కలిస్తే ప్రమాదం ఉంది. టీవీ, ఫ్రిజ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల ప్లగ్‌ని తీసేయండి. లేదంటే విద్యుదాఘాతానికి గురయ్యే అవకాశం ఉంది. కొన్నిసార్లు వరదలపై అవగాహన ఉండదు. అయితే ఇంట్లోకి వర్షపు నీరు వచ్చే అవకాశం ఉన్నట్లయితే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం చాలా మంచిది. ఆహారం, ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగునీటిని నిల్వ చేసుకోవాలి.

# మద్యం కేసులో నిజాలు వెలికి తీయాలి

## ఎంతగా అవినీతి జరిగిందో తేల్చాలి -సిట్ విచారణపై షర్మిల తీవ్ర అసహనం

విజయవాడ**జూలై 24ఆంధ్ర ప్రగతి**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వెనుక దాగి ఉన్న కుట్రలు పూర్తిగా వెలికి తీయాలని కూటమి ప్రభుత్వాన్ని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ మద్యం కుంభకోణంపై స్పందించారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో మద్యం కుంభకోణంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు సంస్థ సిట్‌పైనా విమర్శలు గుప్పించారు. సిట్ పద్ధతి చూస్తే కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందన్నారు. డిస్టలరీల వద్ద కమీషన్‌లు, బినామీలు, నగదు రవాణా అంశాలతోపాటు- వైఎస్ జగన్‌కి నెలకు రూ.60కోట్లు- అందేవని మాత్రమే సిట్ అధికారులు చెబుతున్నారన్నారు. దీంతో మద్యం కుంభకోణంలో తయారీ నుంచి చివర విక్రయాల వరకు అవినీతి జరిగిందనేది అర్థమవుతుందని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ డిజిటల్ యుగంలో సైతం కేవలం నగదు రూపంలో మద్యం విక్రయాలు జరిపారని చెప్పారు.

కేవలం బ్లాక్ మనీ కోసమే డిజిటల్ పేమెంట్లను నిలిపి వేశారని షర్మిల ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నాటి ప్రభుత్వం చేసిన ఆర్థిక నేరంగా ఈ మద్యం విక్రయాలను ఆమె అభివర్ణించారు. రూ.3,500కోట్ల మద్యం కుంభకోణం ఒక్కటే కాదు.. పన్నులు ఎగ్గొట్టాలనే క్యాష్



పరంగా ఈ విక్రయాలు జరిపారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తిగా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. చివరకు నాన్ డ్యూటీ- పేమెంట్లు- మొత్తం బ్లాక్‌లోనే జరిగాయని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబును ఈ సందర్భంగా షర్మిల డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బ్రాండ్ లిక్కర్లను నిలిపివేసి చీప్ లిక్కర్ తయారీని ఎందుకు ప్రోత్సహించారని వైసీపీ అగ్రనేతను వైఎస్ షర్మిల సూటిగా ప్రశ్నించారు. ఇదంతా కుట్రలో భాగంగా జరిగిందన్నారు. గత ఐదేళ్లలో ముప్పై లక్షల మందికి కిడ్నీ సమస్యలు వచ్చాయని.. మరో ముప్పై వేల మందికి పైగా చీప్ లిక్కర్ కారణంగా చనిపోయారని చెప్పారు. కోట్లాది మంది ప్రజలు ఏదో ఒక రూపంలో అనారోగ్యం బారిన పడ్డారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై దృష్టి పెట్టాలని సిట్‌తోపాటు- సీఎం చంద్రబాబుకు సూచించారు.

నాన్ డ్యూటీ- పెయిడ్ లిక్కర్ ఎంత అమ్మారో తేల్చాలన్నారు. డిజిటల్ పేమెంట్ ఆపడం వెనుకే అవినీతి ఉందన్నారు. వీటన్నింటికి వైఎస్ జగన్ సమాధానం చెప్పాలని ఈ విలేకర్ల సమావేశంలో నిలదీశారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి కేవలం క్యాష్ విధానం ఎందుకు అమలు చేశారో ప్రజలకు చెప్పాలని తన అన్న, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సూచించారు. నాసి రకం బ్రాండ్‌లకు ఎందుకు అనుమతి ఇచ్చారో కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే ఈ మద్యం వ్యవహారంలో తనకు అనుకూలంగా ఉన్న అంశాలనే వైఎస్ జగన్ తరచూ చెబుతున్నారని చెప్పారు. రుషికొండను ఎందుకు తవ్వారో కూడా ఇంతవరకు వైఎస్ జగన్ సమాధానం చెప్పలేదన్నారు. వివేకా హత్యలో సాక్షి పత్రిక హార్ట్ ఎటాక్ అని ఎందుకు చెప్పిందో తెలియలేదన్నారు. జగన్ అసలు అంశాలను మరుగున పెట్టి.. మభ్యపెట్టి మాట్లాడటంలో దిట్ట అని వైఎస్ షర్మిల తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఎవరికీ బి టీమ్ కాదన్నారు. ప్రధాని మోదీకి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంకా దత్త పుత్రుడుగానే ఉన్నారని వ్యంగ్యంగా అన్నారు. వైఎస్ఆర్ వ్యతిరేకించిన బీజేపీకి వైఎస్ జగన్ ఊడిగం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అనేక ప్రాజెక్టులను అదానీకి వైఎస్ జగన్ అడ్డగోలుగా కట్టబెట్టారని గుర్తు చేశారు. బీజేపీకి వైఎస్ జగన్ ఎప్పటికీ దత్త పుత్రుడేనని వైఎస్ షర్మిల విమర్శించారు.

# రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

రెండు కొత్త పాలసీలకు సంబంధించి కేబినెట్‌లో చర్చించి.. ఆ తర్వాత ఆమోదముద్ర వేశారు.. ఏపీలో మొత్తం రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. వీటిని మనం వెంటబడి మరీ గ్రౌండ్ చేయించాలని సూచించారు. ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో ఈ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు-, పట్టణాల్లో రెండు సెంట్లు- ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని.. ఈ విషయంపై అందరూ దృష్టి సారించాలని మంత్రులకు మార్గనిర్దేశంచేశారు సీఎం చంద్రబాబు. క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా మనం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలో కూడా అందరి కంటే ముందు ఉండాలని.. దీనివల్ల మనకు ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని చెప్పుకొచ్చారు. సింగపూర్‌తో సంబంధాలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు మన చూపించిన చొరవతో సింగపూర్ ప్రభుత్వం ముందుకు వచ్చి సహాయం చేసిందని గుర్తు చేశారు. సింగపూర్ ప్రభుత్వం కూడా అలానే సహాయం చేసిందనిసీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. గతంలో అమరావతి రాజధానిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం ముందుకు వచ్చిందని.. కానీ ప్రభుత్వం మారిన తర్వాత ఆ కంపెనీ నిర్వాహకులను అప్పటి సీఎం జగన్ వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కంపెనీ నిర్వాహకులపై జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసిందని ధ్వజమెత్తారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులపై కేసు పెట్టేందుకు కూడా ప్రయత్నం చేశారని.. దీంతో వాళ్లు ఏపీపై పూర్తిగా అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. సింగపూర్‌తో సంబంధాలు అన్నింటిని కూడా జగన్ చెడగొట్టారని.. అందుకనే వాళ్లతో మళ్లీ మన సంబంధాలను పునరుద్ధరించుకోవాలని సూచించారు సీఎం చంద్రబాబు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులు సీడ్ క్యాపిటల్ మినహా ఏ ప్రాజెక్ట్ అయినా చేపడతామని అంటున్నారని సీఎం గుర్తుచేశారు. 2024 నుంచి 2025 సంవత్సరానికి నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే తిరుపతి తొక్కిసలాటపై జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఇచ్చిన కమిషన్ నివేదికపై చర్చించారు. ఇరువురు అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రిమండలి ఆదేశాలు జారీ చేసింది. గో సంరక్షణ అధికారి, మరో డీఎస్పీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కేబినెట్ ఆదేశించింది.కాగా, అప్పటి తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడుకి క్లీన్ చిట్ ఇచ్చింది ఏకసభ్య కమిషన్. తిరుపతిలో భవనాల క్రమబద్ధీకరణ విషయంలో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని, అలాగే తిరుపతిలో స్పష్టమైన చట్టం తేవాలని కేబినెట్ భావించింది. ఈ సారి క్రమబద్ధీకరణ చేసిన తర్వాత చట్టం తీసుకువచ్చి భవిష్యత్‌లో ఏలాంటి అక్రమ నిర్మాణాలు చేయకుండా చూడాలని నిర్ణయించింది కేబినెట్. ఇలా ఎన్ని రోజులు క్రమబద్ధీకరణ చేసుకుంటూ వెళ్తామని కేబినెట్‌లో వ్యాఖ్యానించారు మంత్రి నాదెండ్ల మనోహర్. అందువల్లే మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుందామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. మరోవైపు, మంత్రుల పనితీరుపై కేబినెట్‌లో చర్చించారు.. గ్రీన్ హైడ్రోజెన్ డిక్లరేషన్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.. నవంబర్‌లో 8 క్వి.. బిట్ క్వాంటం కంప్యూటర్ ఆవిష్కరించనున్నట్టు- కేబినెట్‌లో తెలియజేశారు సీఎం నారా చంద్రబాబు నాయుడు.. దేశంలోనే తొలిసారి అమరావతిలో ఇది ఆవిష్కరిస్తున్నట్టు- వెల్లడించారు.. ఇక, వ్యవసాయం, నీటి నిర్వహణ, ఆరోగ్య రంగాల్లో.. విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయి.. అందుకు నేషనల్ క్వాంటం మిషన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు.పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం పాలసీలను రూపొందిస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఏపీ ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. దీని ద్వారా పరిశ్రమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రోత్సాహకాలు లభిస్తాయని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీ ద్వారా యూపీ, గుజరాత్, తమిళనాడు లబ్ధిపొందాయి. ప్రత్యేకమైన పాలసీ లేకపోవడంతో పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రాని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో దాదాపు 150 బిలియన్ డాలర్ల వ్యాపారమే లక్ష్యంగా విధానాన్ని రూపొందించాం. పెట్టుబడులు పెట్టేందుకు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు ఆసక్తి చూపుతున్నాయి. విశాఖలో ఐటీ- సేవల కోసం పలు కంపెనీలు ప్రతిపాదనలు ఇచ్చాయి. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలికి వచ్చిన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖలో సిఫి సంస్థ రూ.16,466 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు-చేయనుంది. మధురవాడలో ఆ సంస్థకు 3.6 ఎకరాలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసిందని మంత్రి పార్థసారథి తెలిపారు.

# దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

న్యూఢిల్లీ,**జూలై 24ఆంధ్ర ప్రగతి** స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కులగణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే పక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా

ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోదీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మీరే ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో మీరు కొట్లాడండి.. బయట జంతర్ మంతర్ దగ్గర మేం కొట్లాడుతామన్నారు. కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వమని అన్నారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు. అంతకుముందు తెలంగాణ డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు-వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలిపారు.

# మీ ఆశీర్వాదాలతో..మరింత ఉత్సాహంగా ప్రజా సేవలో పాల్గొంటా : కేటీఆర్

హైదరాబాద్ **జూలై 24ఆంధ్ర ప్రగతి**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో ఆ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి రాష్ట్రం నలుమూలల నుంచి ఆయన అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి ఒక్కరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభిమానుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని చెప్పారు. తనను అభిమానించే వారి ప్రేమ ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని ఆయన తెలిపారు.

**కేటీఆర్‌ను దీవించిన కేసీఆర్**

కేటీఆర్ తన పుట్టిన రోజు సందర్భంగా తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. భార్య శైలిమ ,పుత్రుడు హిమాన్షుతో కలిసి ఆయన ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్లారు. తన తల్లిదండ్రులను కలిసిన ఆయన వారికి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా తన కుమారుడిని ఆలింగనం చేసుకున్న కేసీఆర్ ఆయన్ను దీవించారు.మీరు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి%ూ% కేటీఆర్‌కు సీఎం రేవంత్ పుట్టిన రోజు శుభాకాంక్షలు

'మీరు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి%ూ%' అని పేర్కొంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఎక్స్ వేదికగా కేటీఆర్ బర్త్‌డే విషెష్ తెలిపారు. నిత్యం ప్రజా సేవలో నిమగమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. **కవిత శుభాకాంక్షలు**

%తన అన్న కేటీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య కేటీఆర్‌కు%ూ% పుట్టిన రోజు శుభాకాంక్షలు%ూ%' అని పేర్కొంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# గ్రామ సభల ద్వారా ఇంకను అర్హులైన బంగారు కుటుంబాలను గుర్తించాలి

**ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలలో సానుకూల అవగాహన పెరిగేలా కృషి చేయాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 24:**
గ్రామ సభల ద్వారా మార్గదర్శిలతో పాటు ఇంకను అర్హులైన బంగారు కుటుంబాలను గుర్తించి... పేదరికం నుంచి బంగారు కుటుంబాలు అభివృద్ధి చెందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు.
ఏపీ సచివాలయం నందలి సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, ఆర్టీజిఎస్ లెన్స్ పై సూచనలు, నగర గ్యాస్ సరఫరాకు సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.కలెక్టరేట్లోని వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జేసి విష్ణు చరణ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.
వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్ (పి-4 )మోడల్ సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతోందన్నారు. జిల్లాలో గ్రామ సభల ద్వారా మార్గదర్శి మరియు బంగారు కుటుంబాలను గుర్తించే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలలో అవసరాలను గుర్తించేందుకు సర్వే చేపట్టడం జరుగుతోందని పి-4 మోడల్ సర్వే గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. పేదరికంతో దిగువన ఉన్న కుటుంబాలను బంగారు కుటుంబముగా భావిస్తూ వారికి చేయూతనిచ్చే మార్గదర్శులను గుర్తించే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజలలో సానుకూల అవగాహన పెరిగేలా అధికారులు కృషి చేయాలన్నారు.
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలపై ప్రజలలో సానుకూల అవగాహన పెరిగేలా అధికారులు కృషి చేయాన్నారు. విద్యుత్, ఇసుక, గృహ నిర్మాణం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు లైసెన్సుల జారీ తదితరాలలో పారదర్శక సేవలను అందించి ప్రజలలో అవగాహన పెంచాలని చెప్పారు. అలాగే ఆర్టీజియస్ లో రోజువారి కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్ లక్ష్యాలను జిల్లా స్థాయి అధికారులు, మండలంలో తాసిల్దార్, ఎంపీడీఓలు అవగాహన పెంచుకొని ఆ మేరకు ప్రగతి సాధనకు కృషి చేయాలి. అలాగే జిల్లాకు సంబంధించి ప్రగతి డేటాలో ప్రభుత్వం నిర్దేశించిన డాక్యుమెంట్లను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి జిల్లా జిఎస్టి జాయింట్ కమిషనర్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై -24:** ఉమ్మడి జిల్లా జిఎస్టి జాయింట్ కమిషనర్ నీరజ గురువారం నంద్యాల కలెక్టరేట్ లోని చాంబర్లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేయాల్సిన జిఎస్టికి సంబంధించి పలు అంశాలపై జాయింట్ కమిషనర్ కలెక్టరుతో చర్చించారు.

# సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ను అమలు చేయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాధికారులు.

**సోషల్ మీడియా ఫ్రంట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులపై ఎటువంటి కేసులు పెట్టరాదని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేశారు.**



**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 24:**
సుప్రీంకోర్టు జడ్జిమెంట్ తెలిసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాధికారులు యూట్యూబ్ మీడియా పై కేసులు పెడుతున్న అధికారులు కేసులు నమోదు చేస్తున్న ఉన్నతాధికారులు
రాష్ట్రంలో ఇలాగే కొనసాగితే కేసులు పెట్టే అధికారులు నమోదు చేసే అధికారులపై హైకోర్టులో ఫీల్ వేస్తాం నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు గౌడ్ తెలియజేశారు. గురువారం నాడు డోన్ పటంలోని అంబేద్కర్ కార్యాలయంలో వినియోగదారుల సంఘ సమావేశంలో హాజరైన నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు సోషల్ మీడియా పై ఫ్రంట్ మీడియా పై యూట్యూబ్ మీడియా జర్నలిస్టులపై ఎటువంటి కేసులు నమోదు చేయరాదని సుప్రీంకోర్టు న్యాయస్థానం జీవో కాఫీ జడ్జిమెంట్ జారీ చేశారు. అయితే దేశంలో రాష్ట్రంలో సోషల్ మీడియా జర్నలిస్టులపై అవినీతి అక్రమ అధికారులు వారి బండారాలను బయటపెడుతున్నారని కేసులు నమోదు చేస్తున్నారు. కొంతమంది పోలీస్ అధికారులు సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్న మీడియా జర్నలిస్టులపై కేసులు నమోదు చేస్తున్నారు సాక్షాత్తు సుప్రీంకోర్టు న్యాయస్థానాన్ని లెక్కచేయడం లేదు అధికారులు ఎవరైనా సోషల్ మీడియా పై కేసులు పెడితే ఆ కేసులను అధికారులు నమోదు చేస్తే వెంటనే వారు హైకోర్టు ధిక్కారానికి సుప్రీంకోర్టు దికారానికి బాధ్యులు అవుతారని తర్వాత వారి ఉద్యోగాలు శాశ్వతంగా డిస్మిస్ అవుతాయని చట్టం తెలిసిన కొంతమంది అవినీతి అధికారులు సోషల్ మీడియా పై వేధింపులకు గురి చేస్తున్నారని అలాగే కొనసాగితే దేశవ్యాప్తంగా సుప్రీంకోర్టులో పిలుస్తామని రాష్ట్రంలో హైకోర్టు నందు పిల్ వేస్తామని సోషల్ మీడియా ప్రింట్ మీడియా జర్నలిస్టులు యూట్యూబ్లో ప్రజాసంక్షేమము ప్రజారక్షణ కొరకు ఎనలేని పోరాటాలు కొనసాగిస్తూ కొంతమంది జర్నలిస్టులు హత్యలకు గురి అవుతారని ఉద్యోగుల వేధింపులకు భరించలేక ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని ఎన్నో నిజాలను వెలికి తీసే జర్నలిస్టులకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందని జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వము ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని జర్నలిస్టులు అనుకుంటే ప్రభుత్వాన్ని కూడా కులదయడానికి వార్తలు రాస్తారని జర్నలిస్టులకు రక్షణ కల్పించకపోతే ప్రజాప్రతినిధులపై కూడా మానవ హక్కుల సంఘానికి లోకాయుక్త కి కేసు వేస్తామని భవిష్యత్తులో రాష్ట్రంలో జర్నలిస్టులకు రక్షణ కల్పించకపోతే రాష్ట్ర ప్రభుత్వానికే బాధ్యత వహించాల్సి వస్తుందని ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ సంఘం బేతంచర్ల అధ్యక్షులు గుటుపల్లి రవికుమార్ ప్యాపిలి మండల వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఊటకొండ చిన్న మద్దయ్య డోన్ మండల వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు నాగశేషయ్య వెల్దుర్తి మండల వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు కాల్వ ఓం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేర్ని నానికి హైకోర్టులో ఊరట

**31 వరకు ఎలాంటి తొందరపాటు చర్యలు వద్దని ఆదేశం**



అమరావతి,**జూలై 24ఆంధ్ర ప్రగతి** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నానికి మరోసారి కోర్టులో ఊరట లభించింది.. ఈ నెల 31వ తేదీ వరకు పేర్ని నానిపై ఎటువంటి తొందరపాటు- చర్యలు తీసుకోవద్దని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు పొడిగించింది.. మాజీ మంత్రి పేర్ని నాని ఇటీవల రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై కేసులు నమోదు అయ్యాయి.. దీంతో, ముందస్తు రక్షణ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు నాని.. మరోవైపు, ఈ రోజు కేసు రీచ్ కాక పోవడంతో మధ్యంతర ఉత్తర్వులను పొడిగించాలని కోరారు పేర్ని నాని తరపు న్యాయవాదులు.. దీంతో, కేసు తదుపరి విచారణను ఈ నెల 31వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు.. అప్పటి వరకు ఉత్తర్వులను పొడిగిస్తున్నట్టు- పేర్కొంది.. దీంతో, హైకోర్టులో మాజీ మంత్రి పేర్ని నానికి మరోసారి ఏపీ హైకోర్టులో ఊరట దక్కినట్టు- అయ్యింది..

# శక్తి టీం ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహణ.










**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ జూలై 24:**
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు శక్తి టీం నోడల్ ఆఫీసర్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు సూచనలతో నంద్యాల పట్టణ కేంద్రంలోని రామకృష్ణ పీజీ కళాశాల యందు శక్తి టీం బృందాల ఆధ్వర్యంలో విద్యార్థులులకు సెల్ఫ్ డిఫెన్స్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శక్తి టీం నోడల్ ఆఫీసర్ మరియు నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఏన్. యుగంధర్ బాబు మరియు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి మంద.జావళి ఆల్ఫోన్స్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గారు మాట్లాడుతూ ఏదైనా ఆపాయం జరిగినప్పుడు మహిళలు ఈ సమాజంలో తమకు తాము రక్షణ కల్పించుకోవడంతోపాటు విద్యలో మంచి తర్ఫీదులు నేర్చుకొని రేపటి సమాజానికి ఉపయోగపడాలని, మొబైల్ ఒక వ్యసనం లాంటిది దానిని ఎక్కువగా ఉపయోగించడం వలన కలిగి నష్టాల గురించి వివరిస్తూ దానికి ఎంత దూరంగా ఉంటే అంత సురక్షితంగా ఉంటామని తెలియజేయడం జరిగింది.
ఈ సందర్భంగా నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే లింకులను ఓపెన్ చేయకూడదని, సమాజంలో ప్రస్తుతం జరిగే నేరాలపై అవగాహనతో పాటు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థినులకు అవగాహన కల్పించారు.

# మహనీయుల సేవలు చిరస్మరణీయం.

**సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫీ.**



**ఆంధ్ర ప్రగతి డోన్ జులై 24:**
డోన్ పట్టణం నందు సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో గ్రంథాలయ పితామహుడు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య జయంతి మరియు మహకవి గుర్రం జాషువా వర్ధంతి మరియు స్వాతంత్ర్య సమరయోధులు కొండా వెంకటరంగారెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళులర్పించారు వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు. 1) మహకవి శ్రీ గుర్రం జాషువా 1895, సెప్టెంబర్ 28 న గుంటూరు జిల్లా లో జన్మించారు. విద్యభ్యాసం చేస్తున్నసమయంలోమూఢాచారాలతో నిండిన సమాజంలో చాలా అవమానాలు భరించాడు. సమాజం లో చైతన్యం తీసుకురావాలనే అశయంతో పని చేసాడు. మంచి కవిగా సామాజిక ప్రయోజనం కోసం కవిత్వానికి పదునుపెట్టాడు. మూఢాచారాలు, మూఢనమ్మకాలపై ప్రజలను చైతన్యపరిచి సామాజిక ప్రయోజనం కోసం రచనలు చేసాడు. కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డారు. ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడు. జాషువా తన జీవితకాలంలో ఎన్నో బిరుదులు, పురస్కారాలు అందుకున్నాడు.కవితా విశారద, కవికోకిల, కవి దిగ్గజ - నవయుగ కవిచక్రవర్తి, మధురశ్రీనాథ, విశ్వకవి సామ్రాట్ గా ప్రసిద్ధుడయ్యాడు. పద్మభూషణ, ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి కళాప్రపూర్ణ మొదలైన పురస్కారాలు అందుకున్నాడు. గుర్రం జాషువా 24-7-1971న స్వర్గస్తులైనారు.. ఇలాంటి మహానుభావులను అనుక్షణం స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనలో భాగస్వాములు కావాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు .2) శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య గారు తూర్పు గోదావరి జిల్లాలోని కొంకుదురు గ్రామంలో 1890 జూలై 24న జన్మించారు.ఆయన కృషితో మనదేశంలో గ్రంథాలయ ఉద్యమం ప్రారంభమైంది.ఆయన దేశవ్యాప్తంగా పర్యటించి పలు రాష్ట్రాలలో గ్రంథాలయాలను స్థాపించారు. 1912లో నవంబరు 12న ఆనాటి మద్రాస్ ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ మీటింగ్‌ని రమణయ్య నిర్వహించారు. ఫలితంగా నవంబరు 14న జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించారు.అయ్యంకి కృషితోనే ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ ఏర్పడింది.ఈయన 19 వ ఏటనే ప్రజా సేవ వైపు అడుగులేసి 1910లో బందరులో ఆంధ్ర సాహిత్య పత్రికను స్థాపించి గురజాడ, రాయప్రోలు ,శ్రీశ్రీ రచనలను ప్రచురించి ప్రజలను చైతన్య పరిచారు. విజయవాడలో గ్రంథాలయానికి కార్యదర్శి అయ్యారు. 1934 -48 మధ్య కోస్తా, ఆంధ్రా ప్రాంతాలలో అనేక గ్రంథాలయాలు ఏర్పాటు చేశారు .1972లో పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు .అలాగే గ్రంథాలయ పితామహా, సరస్వతీ రమారమణ, గ్రంథాలయ విశారద వంటి బిరుదులు అందుకున్నారు.వీరు 1979 మార్చి 7న దివంగతులైనారు.ఇలాంటి మహానుభావులను అనుసరించి వారి ఆశయాలను కొనసాగించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.3) కొండా వెంకట రంగారెడ్డి ప్రస్తుత రంగారెడ్డి జిల్లా 1890, డిసెంబరు 12 న జన్మించారు.ఈయన స్వాతంత్ర్య సమరయోధుడు ప్రజా సేవలో స్త్రీలకు వారసత్వపు హక్కు కలగజేయడం, బాల్య వివాహ వ్యవస్థ నిర్మూలన, ఉద్యోగాల నియామకానికి పబ్లిక్ సర్వీసు కమిషన్ ఏర్పాటుకు కృషి చేశారు. హైదరాబాద్‌లో అనేక సాంఘిక, సాంస్కృతిక సేవాసంస్థల ఆవిర్భావంలో ప్రధాన పాత్ర పోషించారు. 1940 వరకు జిల్లా కోర్టు, హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. పేద ప్రజలకు సేవలందించారు. 1970, జూలై 24 న రంగారెడ్డి మరణించారు. ఈయన జ్ఞపకార్థం 1978, ఆగస్టు 15న హైదరాబాదు జిల్లాను విభజించి నూతనంగా ఏర్పడిన జిల్లాకు రంగారెడ్డి జిల్లా అని పేరుపెట్టారు. సమాజానికి సేవలు అందించిన మన దేశ స్వాతంత్ర్యసమరయోధుల అడుగుజాడలలో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# స్వతంత్రత కోల్పోయిన ఎన్నికల సంఘం


### కర్నాటకలో చీటింగ్ ఆధారం తమవద్ద ఉంది
### మీడియాతో విపక్షనేత రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,**జూలై 24ఆంధ్ర ప్రగతి :** రాజ్యాంగబద్ద సంస్థ అయిన ఈసీ స్వతంత్రంగా తన పని తాను చేయడం లేదని కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. గురువారం పార్లమెంట్ ఆవరణలో రాహుల్ మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటకలోని ఒక నియోజకవర్గంలో ఈసీ చీటింగ్ చేసిందని.. ఇందుకు సంబంధించిన 100 శాతం ఆధారం తమ పార్టీ వద్ద ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్నాటకలో మేం ఒక నియోజకవర్గాన్ని పరిశీలించగా.. వేల సంఖ్యలో అర్హత లేని కొత్త ఓటర్లను ఈసీ జాబితాలో చేర్చినట్లు- గుర్తించామని.. ఇందుకు సంబంధించిన ఆధారం తమ దగ్గర ఉందని ఆరోపించారు. కొన్ని నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు 45, 50, 60, 65, వేల మంది వరకు ఉంటున్నారని అనుమానం వ్యక్తం చేశారు. బీహార్ లో కూడా ఇప్పుడే ఇదే విధమైన మోసానికి ఈసీ పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల సంఘానికి ఒక్కటే చెప్పాలనుకుంటు న్నానని.. ఈ తప్పుల నుంచి మీరు తప్పించుకోలేరు. ఒకవేళ మేం తప్పించుకుంటా మనుకుంటే అది మీ పొరపాటే. తప్పు చేసిన ఏ ఒక్క అధికారిని వదలిపెట్టమని హెచ్చరించారు రాహుల్ గాంధీ. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియ గురించి మీడియా ప్రశ్నించగా పై విధంగా రాహుల్ రియాక్ట్ అయ్యారు. రాహుల్ గాంధీ ఆరోపణలపై ఈసీ రియాక్ట్ అయ్యింది. నిరాధారమైన ఆరోపణలు చేయొద్దని సూచించింది. ఎన్నికల పిటిషన్లపై న్యాయస్థానాల్లో తీర్పు వచ్చే వరకు వేచి చూడాలని చెప్పింది.

# అనిల్ అంబానీ కార్యాలయాల్లో సోదాలు

### ఆర్థిక అవతవకలపై ఫిర్యాదులతో చర్యలు




ముంబయి,**జూలై 24ఆంధ్ర ప్రగతి**

మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ మరియు ముంబయిలోని రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి చెందిన సంస్థలపై ఇడి గురువారం దాడులు చేపట్టిందని అధికారులు తెలిపారు. భారీ ఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సిబిఐ రెండు ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి ఈ సోదాలు జరుగుతున్నాయి. ఆపరేషన్‌లో భాగంగా ఈ కేసుతో సంబంధం ఉన్న 50కి పైగా సంస్థలపై ఇడి అధికారులు దాడులు చేసి రికార్డులను పరిశీలిస్తోంది. 25మందికి పైగా వ్యక్తులను ప్రశ్నిస్తోంది. సుమారు 35 ప్రదేశాల్లో దర్యాప్తు సంస్థ సోదాలు నిర్వహిస్తున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ప్రణాళికాబద్ధంగా, ముందస్తు ఆలోచనతో రూపొందించిన పథకంతో బ్యాంకులు, వాటాదారులు, పెట్టుబడి దారులు మరియు ప్రభుత్వ సంస్థలను మోసం చేసి ప్రజా ధనాన్ని స్వాహా చేసినట్లు ఇడి ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన సంగతి తెలిసిందే. రుణాలను సులభతరం చేయడానికి యెస్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ ప్రమోటర్లు సహా సీనియర్ బ్యాంక్ అధికారులకు లంచం ఇచ్చినట్లు- తెలిపింది. 2017-2019 మధ్య, యెస్ బ్యాంక్ రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూప్ కింద ఉన్న ఆర్ఎఏజిఏ కంపెనీలకు సుమారు రూ.3,000 కోట్ల రుణాలను మంజూరు చేశారని పేర్కొంది. యెస్ బ్యాంక్ ప్రమోటర్లు రుణాలు మంజూరు చేయడానికి ముందు వారి ప్రైవేట్ ఆధీనంలో ఉన్న కంపెనీల్లో చెల్లింపులను తీసుకునేందుకు వీలుగా చట్టవిరుద్ధమైన క్విడ్ ప్రోకో జరిగినట్లు ఇడి స్పష్టం చేసింది.

-------------

# ప్రముఖ నేత్ర వైద్యుడు నాం పెరుమాళ్ కన్నుమూత



మధురై,**జూలై 24ఆంధ్ర ప్రగతి** మధురైకి చెందిన అరవింద్ కంటి ఆసుపత్రి చైర్మన్ పి.నాంపెరుమాళ్ సామి(85)గురువారం మరణించారు. 1940 జూలై 9న తేని జిల్లాలోని వ్యవసాయ నేపథ్యం ఉన్న ఒక చిన్న కుగ్రామంలో జన్మించిన ఆయన మధురై మెడికల్ కాలేజీ నుండి ఎంబిబిఎస్ పూర్తి చేసి ఉన్నత విద్యను అభ్యసించడానికి అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లారు. ఆయన దేశంలోనే మొట్టమొదటి రెటీనా నిపుణుడు. ఆయన సొంత వెంచర్‌ను ప్రారంభించే ముందు మధురైలోని ఎర్స్కిన్ హాస్పిటల్ (ప్రస్తుతం ప్రభుత్వ రాజాజీ హాస్పిటల్ అని పిలుస్తారు)లో ప్రాక్టీస్ చేశారని ఆయన పెద్ద కుమారుడు ఎన్.వెంకటేష్ ప్రజ్ఞ అన్నారు. డాక్టర్ నాంపెరుమాళ్ సామి నేత్ర వైద్య రంగంలో చేసిన అపారమైన కృషికి 2007లో పద్మశ్రీని అందుకున్నారు. ఆయన తన విశిష్టమైన మరియు సుదీర్ఘ కెరీర్‌లో అనేక అవార్డులను అందుకున్నారు. జూలై 25(శుక్రవారం) తేని జిల్లాలోని అంబసముద్రంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆయనకు భార్య నాచియార్, ఇద్దరు కుమారులు వెంకటేష్ ప్రజ్ఞ, విష్ణు ప్రసాద్ ఉన్నారు.

# ముంబయి బాంబు పేలుళ్ల కేసు

### మహారాష్ట్ర హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే





న్యూఢిల్లీ,**జూలై 24ఆంధ్ర ప్రగతి** 2006 ముంబయి బాంబు పేలుళ్ల కేసులో 12మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు గురువారం స్టే విధించింది. హైకోర్టు తీర్పును ఒక ఉదాహరణగా పరిగణించరాదని జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులోని నిందితులందరికీ నోటీసులను జారీ చేసింది. అయితే నిందితులను జైలు నుండి విడుదల చేయడాన్ని నిలిపివేయలేదు. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పిటిషన్ దాఖలు చేసింది. 2006 జులై 11న ముంబయిలోని ప్రత్యేక లోకల్ ట్రైన్‌లో 11నిమిషాల వ్యవధిలో ఏడు బాంబు పేలుళ్లు జరిగాయి. ఈ ఘటనలో 180మందికి పైగా మరణించారు. ముంబై శివారు వెస్టర్న్ లోకల్ రైళ్లలో జులై 11, 2006న జరిగిన ఏడు పేలుళ్లు భారతదేశ చరిత్రలో అత్యంత ఘోరమైన ఉగ్రవాద దాడుల్లో ఒకటిగా నిలిచాయి. సాయంత్రం రద్దీ సమయంలో జరిగిన ఈ దాడుల్లో 189 మంది ప్రాణాలు కోల్పోగా, 820 మందికి పైగా గాయపడ్డారు. ఈ కేసులో 12 మంది నిందితులను మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అరెస్టు చేసి, స్పెషల్ కోర్టు వారిని దోషులుగా తేల్చింది. ఐదుగురికి మరణశిక్ష, మిగిలిన ఏడుగురికి జీవిత ఖైదు విధించారు. అయితే, బాంబే హైకోర్టు ఇటీవల ఈ తీర్పును రద్దు చేస్తూ, నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ కేసును స్వీకరించి, బాంబే హైకోర్టు తీర్పును స్టే చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ ఎన్.కె. సింగ్ బెంచ్ ముందు వాదిస్తూ, నిందితులను తిరిగి అరెస్టు చేయాలని కోరడం లేదని, కానీ బాంబే హైకోర్టు తీర్పులోని కొన్ని పరిశీలనలు మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ కింద పెండింగ్‌లో ఉన్న ఇతర కేసులపై ప్రభావం చూపవచ్చని వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం కోర్టు, నిందితులను జైలుకు తిరిగి పంపాల్సిన అవసరం లేదని, అయితే హైకోర్టు తీర్పును ఇతర కేసులకు ప్రామాణికంగా పరిగణించరాదని ఆదేశించింది. దీని ప్రకారం, హైకోర్టు తీర్పు ప్రామాణిక విలువను మాత్రమే స్టే చేశారు. జూలై 21న, బాంబే హైకోర్టు జస్టిస్ అనిల్ కిలోర్, జస్టిస్ శ్యామ్ చందక్ బెంచ్, 12 మంది నిందితుల శిక్షను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ వారిని దోషులుగా నిరూపించడంలో విఫలమైందని కోర్టు తెలిపింది. అంతేకాక, మహారాష్ట్ర ఆ-ూ దర్యాప్తు పద్ధతులపై తీవ్ర విమర్శలు చేసింది. నిందితులు కస్టడీలో హింసకు గురయ్యారని, దర్యాప్తు అధికారులు ఫలితాల కోసం ఒత్తిడికి గురిచేశారని హైకోర్టు ప్రస్తావించింది. సుప్రీంకోర్టు ఇప్పుడు ఈ కేసును విచారణకు స్వీకరించడంతో, బాంబే హైకోర్టు సమర్పించిన ఆధారాలు, న్యాయపరమైన తీర్మానాలపై తుది నిర్ణయం ఆధారపడి ఉంటు-ంది. ఈ కేసు భారత న్యాయ వ్యవస్థలో ఉగ్రవాద ఆరోపణలు, దర్యాప్తు పద్ధతులపై మరింత చర్చకు దారితీసే అవకాశం ఉంది.

# క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం

**అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు**

**చంద్రబాబుతో సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం**

**అమరావతిలో ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు సూచన**



అమరావతి**జూలై 24ఆంధ్ర ప్రగతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమారవతి క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు- చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ కూడా భాగస్వామ్యం వహించనుంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని సిఎం అధికారులకు సూచించారు. సిఎం చంద్రబాబుతో క్యూపిఐఎఐ సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం అయ్యారు. అమరావతిలో ఏర్పాటు- చేస్తున్న క్వాంటం వ్యాలీ క్యూపిఐఎఐ సంస్థ భాగస్వామ్యం అయ్యారు. విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని, అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు- చేయాలని అధికారులకు సిఎం ఆదేశాలిచ్చారు. అధునాతన 8 క్యూబినేట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఎఐ సంస్థ ముందుకొచ్చిందని చంద్రబాబు తెలియజేశారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర నాగరాజన్‌తో చర్చించారు. ప్రజల ప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, అలాగే, విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని సిఎం అన్నారు. దీనితో పాటు- అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి క్యూపిఐఏఐను కోరారు. తద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు క్వాంటం అల్గారిథంలు, అప్లికేషన్‌లను రూపొందించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వివిధ పంటల సాగులో కచ్చితత్వం, తెగుళ్లకు సంబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వటం ద్వారా రైతుల ఆదాయాలను మెరుగుపడేందుకు ఈ సాంకేతికత దోహద పడాలని సీఎం పేర్కోన్నారు. రాష్ట్రంలో నీటి వనరులను సమర్ధంగా నిర్వహించేందుకు వీలుగా క్వాంటం టెక్నాలజీని వాడాలన్నారు. వ్యాధుల నిర్ధారణ, మెడికల్ లాజిస్టిక్స్ తదితర అంశాల్లోనూ క్వాంటం సిమ్యులేషన్‌ను సమర్ధంగా వినియోగించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. యువతకు నైపుణ్యాలను కల్పించే అంశంలోనూ క్వాంటం టెక్నాలజీ సహకారాన్ని తీసుకునేలా ప్రభుత్వం యోచన చేస్తోంది. క్వాంటం లాంటి ఆధునిక సాంకేతికత ద్వారా సామాన్య ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్ని మెరుగు పర్చేలా ప్రభుత్వం కార్యాచరణ చేస్తోంది. విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ రంగాల్లో డీప్ -టె-క్ ద్వారా సమాజానికి విస్తృత ప్రయోజనాలు కల్పించటమే లక్ష్యంగా క్యూపిఐఏఐ, నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# సాగర్ కుడికాల్వ నుంచి ఎపికి నీరు విడుదల

### అనుమతులు లేకుండా నీటి విడుదలపై అభ్యంతరం -కెఆర్ఎంబికి ఫిర్యాదు చేసిన తెలంగాణ



హైదరాబాద్,**జూలై 24ఆంధ్ర ప్రగతి**

శ్రీశైలం జలాశయం నిండక ముందే వచ్చిన వరదను వచ్చినట్టే నీటిని తరలించుకుపోతున్న ఏపీ దృష్టి ఇప్పుడు నాగార్జున సాగర్ పై పడిందని, కేఆర్ఎంబీ అనుమతి లేకుండా తాగు అవసరాల పేరుతో సాగర్ కుడి కాలువకు నీటిని విడుదల చేసుకున్నారు. దీనిపై తెలంగాణ కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసింది. 2023 నవంబర్ 30న ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఏపి అధికారులు పోలీస్ బలగాలతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై దౌర్జన్యంగా ప్రవేశించి ఏపీ వైపు నుంచి 13 గేట్లు- తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వాణ పై తెలుగు రాష్ట్రాల మధ్య వివాద రగిలింది. సాగర్ ప్రాజెక్టు సమస్యను పరిష్కరించేందుకు కేఆర్ఎంబి కృష్ణా రివర్ యాజమాన్యం బోర్డు రంగంలోకి దిగింది. నీటి వాటాల వాడకంపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాన్ని సద్దుమణిగేలా నీటి ఇరు రాష్ట్రాలకు నీటి వాటాలు కేటాయింపు నిర్వహించారు. దీంతోపాటు- ప్రాజెక్టు నిర్వహణ విషయంలో సైతం ప్రాజెక్టు 26 గేట్లలో తెలంగాణ వైపున్న13 గేట్లను తెలంగాణ అధికారులు ఏపీ వైపు ఉన్న 13 గేట్ల నిర్వహణ ఆయా రాష్ట్రాల అధికారులే మైం-టైన్ చేసేలా కేఆర్ ఎంబీ ఆదేశాలను జారీ చేసింది. అప్పటినుంచి భద్రత విషయంలో కేంద్ర సీఆర్పిఎఫ్ బలగాలు నాగార్జున సాగర్ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సుమారు 18 నెలల పాటు- ఇటు- తెలంగాణ అటు- ఏపీ వైపు భద్రత బలగాలు డ్యాం పై విధులు నిర్వహించారు. సాగర్ ప్రాజెక్టు పై నెలకొన్న ప్రాజెక్టు నిర్వహణ, భద్రత, నీటి వాటాల పంపకం, మరమ్మతుల వంటి విషయంలో కేఆర్ ఎంబీ తీసుకుని నిర్ణయాలకు ఆదేశాలకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి పని చేస్తున్నాయి. కానీ తాజాగానిన్న ఏపీ అధికారులు కేఆర్ ఎంబీ నిబంధనలను ఉల్లంఘించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి కుడికాలువకు అక్రమంగా నీటిని వదిలారు. దీంతో మరోసారి తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం రేకెత్తింది. సాగర్ కుడి కాల్వకు అక్రమ నీటి తరలింపును వెంటనే ఆపాలని కోరుతూ తెలంగాణ ఇరిగేషన్ అధికారులు కృష్ణా రివర్ బోర్డు కు ఫిర్యాదు చేశారు.

# నకిలీ ఓటర్లను మేము ఎలా అనుమతిస్తాం?

**ఢిల్లీ:** బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. ప్రతిపక్షాల విమర్శలపై తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. నకిలీ ఓటర్లను ఎలా అనుమతిస్తామంటూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమర్థించుకుంది. ఈమేరకు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్‌కుమార్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. "మన దేశ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం తల్లి లాంటిది. దానికి అనుగుణంగానే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాం. ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేశాం. విమర్శలు, వివాదాలకు భయపడి రాజ్యాంగానికి వ్యతిరేకంగా మేం ఎలా పనిచేయగలం? చనిపోయిన ఓటర్ల పేరుతో నకిలీ ఓట్లను ఎలా అనుమతిస్తాం? శాశ్వతంగా వలస వచ్చిన వారు, రెండు ప్రాంతాల్లో ఓటు రిజిస్టర్ చేసుకున్న వారు, విదేశీయులతో ఎలా ఓటు వేయిస్తాం? పారదర్శక పనితీరు కోసం ప్రక్షాళన చేయకూడదా? రాజకీయ




సిద్ధాంతాలకు అతీతంగా దేశ పౌరులంతా ఈ ప్రశ్నలపై పునరాలోచన చేయాలి" అని సీఈసీ తన ప్రకటనలో సూచించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణలో కీలక విషయాలు బయటపడ్డాయి. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజకవర్గాలకు మారినట్లు ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండు చోట్ల ఓటు నమోదు చేసుకున్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు రాష్ట్రంలో 7.89 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. ఇప్పటివరకు 7.68 కోట్ల మంది వివరాలను సేకరించినట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. ఆగస్టు 1 నుంచి ముసాయిదా ఎన్నికల జాబితా ప్రచురించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇప్పటికే వీటికి సంబంధించిన వివరాలను రాష్ట్రంలోని 12 ప్రధాన పార్టీలతో పంచుకున్నామని, తద్వారా పేర్లను ఎందుకు తొలగించామో అందరికీ తెలుస్తుందని పేర్కొంది. సెప్టెంబర్ 1 వరకు సామాన్యులు సహా ఎవరైనా అభ్యంతరాలు తెలపవచ్చని సూచించింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉంది.

# నాలుగోరోజూ సాగని చర్చ..

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నాలురోజు కూడా ఎలాంటి చర్చా లేకుండానే ముగిశాయి. ప్రతిపక్ష ఎంపీల నిరసనలు, రభస కొనసాగడంతో వరుసగా గురువారం కూడా సమావేశాలో గందరగోళం పరిస్థితులు నెలకొన్నాయి. సభా కార్యకలాపాలకు తీవ్ర అవరోధం ఏర్పడడంతో రాజ్యసభ లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడ్డాయి.



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా నాలుగోరోజు గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. వాయిదా తీర్మానాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చకు పట్టుబట్టారు. స్పీకర్ ఓం బిర్లా ఎంత నచ్చజెప్పినా సభ్యులు వినిపించుకోలేదు. సభలో తమ నిరసనలు కొనసాగించారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. విపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో లోక్‌సభను మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అయితే మధ్యాహ్నం సభ ప్రారంభమైనప్పటికీ అదే పరిస్థితి కొనసాగింది. దీంతో సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి కొనసాగింది. విపక్ష సభ్యుల నిరసనల మధ్యే ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి.

**విపక్షాల ప్రధాన డిమాండ్లు**

బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాకు ప్రత్యేక నిశిత సవరణ (సర్) చేపట్టడం, పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించడం వంటి అంశాలపై వెంటనే చర్చను చేపట్టాలన్న విపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎడారి దేశంలో ఇసుక కొరత..

# విదేశాల నుంచి దిగుమతి!

**ఇంటర్నెట్‌డెస్క్:** ఏడారి దేశం అనగానే చటుక్కున గుర్తొచ్చేది సౌదీ అరేబియా ఆ దేశ భూభాగంలో 95 శాతం ఎడారే. అలాంటి దేశంలో ఇసుక కొరత అంటే ఆశ్చర్యంగా ఉంది కదూ. నిజమే.. సౌదీ అరేబియా ఇతర దేశాల నుంచి ఇసుకను దిగుమతి చేసుకుంటోంది. ఎందుకో తెలుసా..? అక్కడ లభించే ఇసుక నిర్మాణాలకు ఉపయోగపడకపోవడమే. విజన్ 2030లో భాగంగా సౌదీ అరేబియా భారీ కట్టడాలను నిర్మిస్తోంది. వీటికి అవసరమైన ఇసుకను ఆస్ట్రేలియా, చైనా, బెల్జియం దేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. సౌదీ ఎదుర్కొంటున్న సమస్య భవిష్యత్‌లో మరిన్ని దేశాలకు వ్యాపించవచ్చని నిపుణులు చెబుతున్నారు.



**ఎడారి ఇసుక ఎందుకు పనికిరాదు?**

ఎడారిలో కనుచూపు మేరలో ఇసుకే కనిపిస్తుంది. కానీ, అందులో కొంచెం కూడా నిర్మాణాలకు వినియోగించలేం. ఎందుకంటే.. ఎడారి ఇసుక చాలా మృదువుగా ఉంటుంది. అంతేకాకుండా నిరంతరం వీచే గాలుల వల్ల కోతకు గురై.. ఇసుక రేణువులు గుండ్రంగా మారిపోతాయి. ఇలాంటి ఇసుకను సిమెంట్‌తో కలిపినా గట్టితనం రాదు. నిర్మాణాల్లో కరుకుగా, పలకలుగా ఉండే ఇసుకను వినియోగించడం ఉత్తమం. ఇలాంటి ఇసుక సాధారణంగా నదీ గర్భంలోనూ, సరస్సుల్లోనూ, లేదంటే సముద్ర గర్భంలో దొరుకుతుంది. అయితే, సముద్రంలోని ఇసుక లవణాలు కలిగి ఉండటం వల్ల చాలా మంది నిర్మాణాల్లో వినియోగించేందుకు వెనకడుగు వేస్తుంటారు.

**కీలక ఎగుమతిదారుగా ఆస్ట్రేలియా**

ఓఈసీ (అబ్జర్వేటరీ ఆఫ్ ఎకనామిక్ కాంప్లెక్సిటీ) వరల్డ్ నివేదికల ప్రకారం.. ప్రపంచంలో కీలక ఇసుక ఎగుమతి దేశాల్లో ద్వీపదేశం ఆస్ట్రేలియా నిలిచింది. 2023లో అత్యధికంగా 273 మిలియన్ డాలర్ల విలువైన ఇసుకను విదేశాలకు ఎగుమతి చేసి.. రెండో అతిపెద్ద ఇసుక ఎగుమతిదారు దేశంగా నిలిచింది. తొలి స్థానంలో అమెరికా ఉంది. సౌదీ అరేబియా దాదాపు 140 మిలియన్ డాలర్ల ఇసుకను ఆస్ట్రేలియా నుంచి కొనుగోలు చేసింది. దీనిని ఎర్రసముద్రం, నియోమ్, క్విడ్డియా ప్రాజెక్టులకు వినియోగించింది.

**సౌదీ ఒక్కటే కాదు..!**

కేవలం సౌదీ అరేబియా మాత్రమే ఇసుకను దిగుమతి చేసుకోవడం లేదు. ఆ జాబితాలో యునైటెడ్ ఎమిరేట్స్, ఖతార్ కూడా ఉన్నాయి. ఇటీవల దుబాయ్, అబుదాబి లాంటి నగరాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో భారీ మొత్తంలో ఇసుక కొరత ఏర్పడింది. భవనాలు బలంగా, ఎక్కువకాలం ఉండాలన్న ఉద్దేశంతో నాణ్యమైన ఇసుకను విదేశాల నుంచి దిగుమతి చేసుకొని నిర్మాణాల్లో వినియోగిస్తున్నారు.

**ఇసుక సంక్షోభం.. పెద్ద సమస్యే..!**

ఇసుక సంక్షోభం కేవలం పశ్చిమాసియా దేశాలకే పరిమితం కావడం లేదు. యూఎన్ఈపీ నివేదిక ప్రకారం.. ప్రపంచ వ్యాప్తంగా ఏడాదికి 50 బిలియన్ టన్నుల ఇసుకను వినియోగిస్తున్నారు. భారీగా ఇసుక తవ్వకాలు చేపడితే.. కట్టడాలకు వినియోగించే ఇసుక పరిమాణం భవిష్యత్‌లో తగ్గిపోయే అవకాశం ఉంది. దీనినే ఇసుక సంక్షోభంగా నిపుణులు చెబుతున్నారు. ఈ సమస్య ప్రపంచ దేశాలన్నింటికీ విస్తరించకముందే.. జాగ్రత్త పడాలని హెచ్చరిస్తున్నారు. ఇసుకకు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని చెబుతున్నారు. రాళ్లను పిండి చేసి (ఎమ్-శాండ్) కట్టడాల్లో వినియోగించుకోవాలని సూచిస్తున్నారు.

# పవన్‌కు సిఎం చంద్రబాబు, లోకేశ్ అభినదనలు

## లోకేశ్‌ను ఆలింగనం చేసుకున్న పవన్ కళ్యాణ్

**అమరావతి,జూలై 24:**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నటించిన సినిమా హరిహర వీరమల్లు విడుదల సందర్భంగా మంత్రులు అభినందనలు తెలిపారు. మంత్రి నారా లోకేష్‌ను పవన్ కల్యాణ్ ఆలింగనం చేసుకుని కృతజ్ఞతలు చెప్పారు . కేబినెట్ మీటింగ్ ముందు పవన్‌ను పిలిచి మరీ షేక్ హ్యాండ్ ఇచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. మరోవైపు.. విశాఖపట్నం మద్దిలపాలెంలో ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ వీక్షించారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్ డిప్యూటీ- సీఎం అయిన తర్వాత వచ్చిన మొదటి సినిమా అద్భుతంగా ఉందని ప్రశంసించారు. పవన్ కల్యాణ్ అద్భుత నటనతో ప్రేక్షకులను కట్టిపడేశారని కొనియాడారు. ప్రేక్షకులను రంజింప చేయడానికే కాకుండా ఆలోచింపచేయడానికి ఈ చిత్రం తీశారని అభివర్ణించారు. ఈ సినిమాలో మల్లయుద్ధం హైలెట్ అని... అన్నివర్గాల ప్రజలను పవన్ కల్యాణ్ మెప్పించారని చెప్పుకొచ్చారు. ఔరంగజేబు చేసిన అకృత్యాలు దాష్టికాలను ఈ



చిత్రంలో బాగా చూపించారని కొనియాడారు. జిజియా పన్ను కట్టకపోతే ముస్లిమేతరులను వేధించిన తీరును బాగా చూపించారని ఉద్ఘాటించారు. మత సామరస్యాన్ని దెబ్బతీసిన ఔరంగజేబుపై సినిమా చేయడం చాలా సాహసమని నొక్కిచెప్పారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలను నిలబెట్టిన వీరుల కథలను సినిమాగా తీసినందుకు పవన్ కల్యాణ్‌ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని తెలిపారు. ఎంతో కష్టపడి తీసిన ఈ మూవీని ప్రేక్షకులు ఆదరించాలని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ కోరారు.



## దూసుకొచ్చిన పాక్ డ్రోన్లు



**అమృత్‌సర్:** నార్కో-టెర్రర్ నెట్‌వర్క్‌లను పెంచిపోషిస్తున్న పాకిస్తాన్‌కు భారత భద్రతా బలగాలు షాకిచ్చాయి. పంజాబ్ సరిహద్దుల్లో వరుస ఆపరేషన్లు చేపట్టిన బీఎస్ఎఫ్ పాక్ నుంచి భారత్ వైపు వచ్చిన ఆరు డ్రోన్లను కూల్చేసింది. ఈ ఆపరేషన్‌లో మొత్తం ఆరు డ్రోన్లను అదుపులోకి తీసుకున్నారు. వాటిల్లో మూడు డ్రోన్లు ఏరియల్ ఫొటోగ్రఫీ,వీడియోల్ని తీసేందుకు ఉపయోగించే డీజీఐ మావిక్ డ్రోన్‌లు కాగా.. మరో మూడు డ్రోన్లలో మూడు పిస్టల్స్,వాటిల్లో బుల్లెట్లను నింపేందుకు వినియోగించే మ్యాగిజైన్‌ను, 1.1 కేజీ హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు బీఎస్ఎఫ్ విభాగం అధికారికంగా ప్రకటించింది. అమృత్‌సర్ జిల్లాలోని మోధే గ్రామం వద్ద రాత్రి సమయంలో ఐదు డ్రోన్లను బీఎస్ఎఫ్ జవాన్లు టెక్నాలజీ సాయంతో వాటిని కూల్చేశారు. అక్కడ మూడు తుపాకులు, మూడు మ్యాగజైన్లు,హెరాయిన్ ఉన్న నాలుగు ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. టర్న్ టారన్ జిల్లాలోని డాల్ గ్రామం వద్ద పిస్టల్ భాగాలు, మ్యాగజైన్‌ను గుర్తించారు. అటారి గ్రామం వద్ద మరో డ్రోన్‌ను అడ్డుకుని రెండు మ్యాగజైన్లు స్వాధీనం చేసుకున్నారు. భారత భద్రతా బలగాలు చేపట్టిన ఈ ఆపరేషన్లు పాకిస్తాన్ ప్రేరిత నార్కో-టెర్రర్ నెట్‌వర్క్‌లపై గట్టి దెబ్బగా భావిస్తున్నారు. బీఎస్ఫ్, పంజాబ్ పోలీసుల సమన్వయంతో ఈ ఆపరేషన్లు జరిగాయి.కాగా, ఇలాంటి ఘటనలు సరిహద్దు భద్రతను మరింత కఠినంగా చేయాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి.

## ఛత్తీస్‌గఢ్‌లో 51 మంది మావోయిస్టుల లొంగుబాటు!



**చర్ల:** ఛత్తీస్‌గఢ్‌లో పెద్దఎత్తున మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. నారాయణపూర్, సుక్మా, బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో కలిపి మొత్తం 51 మంది ఆయుధాలు వీడారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరం చేయడం, ప్రభుత్వ పునరావాస విధానం అమలుతో నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. 2024 నుంచి ఇప్పటివరకు బీజాపుర్ జిల్లాలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 185 మంది మావోయిస్టులు హతమయ్యారని, 803 మంది అరెస్టు కాగా.. 431 మంది లొంగిపోయారన్నారు.

బీజాపూర్ జిల్లాలో బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ఎదుట 25 మంది లొంగిపోయారు. వీరిపై రూ.1.15 కోట్ల మేర రివార్డు ఉన్నట్టు ఐజీ వెల్లడించారు. ప్రోత్సాహకంగా వారికి రూ.50 వేల చొప్పున చెక్కులు అందజేశారు.

కాంకేర్ జిల్లా ఎస్పీ కల్యాణ్ ఎలిసెల ఎదుట 13 మంది లొంగిపోయారు. వీరిలో మిలటరీ కంపెనీ కమాండర్ మంగులు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. వీరిపై రూ.62 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు.

సుక్మా ఎస్పీ కిరణ్ జవాన్ ఎదుట ఐదుగురు లొంగిపోయారు. వీరిపై రూ.6 లక్షల రివార్డు ఉంది. వారిలో కొంతమంది గతంలో పలు విధ్వంసకర ఘటనల్లో పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు.

నారాయణపూర్ ఎస్పీ రాబిన్‌సన్ గుడియా ఎదుట నలుగురు మహిళా మావోయిస్టులు సహా ఎనిమిది మంది లొంగిపోయారు. వీరిలో కమాండర్ కమలేశ్ ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. వీరందరిపై రూ.33 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు.

## లోయలో పడిన బస్సు.. ఐదుగురు మృతి

**మండీ:** హిమాచల్‌లోని మండీలో ఘోర దుర్ఘటన చోటుచేసుకుంది. హిమాచల్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (హెచ్ఆర్‌టీసీ)కు చెందిన బస్సు లోయలో పడి, ఐదుగురు మృతిచెందగా, 20 మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రులంతా ప్రస్తుతం సర్కాఘాట్ ఆస్పత్రిలో



చికిత్స పొందుతున్నారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నదని తెలుస్తోంది. ఈ దుర్ఘటన హిమాచల్‌లోని మండీకి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న సర్కాఘాట్ సబ్-డివిజన్‌లోని మాసెరాన్ సమీపంలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై హిమాచల్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు విచారం వ్యక్తం చేశారు. హెచ్ఆర్‌టీసీ బస్సు లోయలో పడిపోవడం హృదయ విదారకమైనదని ఆయన పేర్కొన్నారు. బాధితులకు వెంటనే వైద్యసాయం అందించాలని తాను అధికారులను ఆదేశించానని ఆయన తెలిపారు. 'ఈ దుఃఖ సమయంలో, మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను' అని సుఖ్విందర్ సింగ్ సుఖు'ఎక్స్' పోస్టులో తెలిపారు. పోలీసులు, స్థానిక అధికార యంత్రాంగం రిలీఫ్ ఆపరేషన్లలో చురుకుగా పాల్గొంది.

## ఏమిటీ థాయ్-కంబోడియా వివాదం: ఆగ్నేయాసియాలో యుద్ధ మేఘాలు ఎందుకంటే..?

**ఇంటర్నెట్‌డెస్క్:** సరిహద్దు గొడవలు, ఆలయాలు, మందుపాతరల ఘర్షణలు కలిసి ఇప్పుడు ఆసియాలో రెండు దేశాలను యుద్ధం ముందు నిలిపాయి. థాయ్‌ల్యాండ్-కంబోడియాలు యుద్ధం అంచుకు రావడం గమనార్హం. అసలు ఈ సరిహద్దు వివాదంతోనే థాయ్ ప్రధాని ఏకంగా పదవిని కోల్పోయారు. ఇరు దేశాల మధ్య 508 మైళ్ల సరిహద్దు ఉంది. దీనిలో అత్యధిక భాగాన్ని ఫ్రాన్స్ పాలన కింద ఉన్నప్పుడే గుర్తించారు. ఇరు దేశాలు శాంతియుతంగా కలిసి ఉంటున్నప్పటికీ.. సరిహద్దులు మాత్రం తరచూ ఘర్షణలతో రగులుతున్నాయి. ముఖ్యంగా ప్రముఖ ఆలయాలు ఉన్న ప్రీహ్ విహార్, ట మోన్ థోమ్, ట మ్యూన్ థోమ్ ఉన్న పర్వతాలు, అరణ్యాలు కలగలిసిన ప్రాంతాల కోసం ఈ పోరాటం జరుగుతోంది. వీటిల్లో 9వ శతాబ్దానికి చెందిన ప్రీహ్ విహార్ కీలకమైంది. దీనిని ఖెమర్ పాలకులు నిర్మించారు. డాంగ్రెక్ పర్వతాల శిఖరం థాయ్‌ల్యాండ్‌కు అత్యంత సమీపంలో ఉంటుంది. ఈ ఆలయం కంబోడియాకు చెందుతుందని 1962లో అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దానిని థాయ్‌ల్యాండ్ అంగీకరించింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# సెప్టెంబర్‌లో ఆసియా కప్!

## • దుబాయ్‌లో నిర్వహించేందుకు ప్లాన్




క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్. 2025 ఆసియా కప్‌పై ఓ స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. ఈ టోర్నీ నిర్వహణపై కొంత కాలంగా గందరగోళం నెలకొనగా గురువారం సస్పెన్స్ వీడింది. తాజాగా జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో బీసీసీఐ పెద్దలు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. అయితే వచ్చే ఏడాది టీ20 వరల్డ్‌కప్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ టోర్నీని నిర్వహించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఈ టోర్నీకి సంబంధించిన ఆతిథ్య హక్కులు బీసీసీఐ వద్దే ఉన్నాయి. అయినప్పటికీ పలు కారణాల వల్ల తటస్థంగా దుబాయ్ వేదికగా సెప్టెంబర్‌లో ఈ టోర్నీని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారికంగా ప్రకటన వచ్చే ఛాన్స్ ఉన్నట్లు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. ఇటీవల పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల కారణంగా ఈ టోర్నీపై సందిగ్ధం నెలకొంది. అసలు టోర్నీ ఉంటుందా అనే రేంజ్‌లో కాంట్రవర్సీ అయ్యింది. దాదాపు భారత్ ఈ టోర్నీలో పాల్గొనదని వార్తలు వచ్చాయి. పాకిస్థాన్‌తో ఏ టోర్నీలోనైనా అసలు మ్యాచ్ ఆడడం అసాధ్యం అని ప్రచారం సాగింది. అయితే అవన్నీ అవాస్తవమని బీసీసీఐ మెంబక్ ఈ ప్రచారాన్ని కొట్టి పడేశారు. తాజాగా ఆసియా కప్‌పై క్లారిటీ వచ్చేసింది. టోర్నీ టీ20 ఫార్మాట్లో జరగనుంది. అంతేకాకుండా ఈ టోర్నీ భారత్- పాకిస్థాన్ మధ్య కూడా మ్యాచ్ ఉండనున్నట్లు ఆసియా క్రికెట్ కౌన్సిల్ మెంబర్ ఒకరు చెప్పారు. దీంతో క్రికెట్ ఫ్యాన్స్‌లో జోష్ వచ్చేసింది. సెప్టెంబర్ రెండో వారంలో ఈ టోర్నీ ప్రారంభం కానున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే త్వరలోనే ఈ టోర్నీ తేదీలను అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉంది. కాగా, భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోగి దిగనుంది. ఈ సారి టోర్నీ టీ20 ఫార్మాట్లో జరగనుంది. భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోగి దిగనుంది. షెడ్యూల్ ప్రకారం ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్గనిస్థాన్, హాంకాంగ్, ఒమన్ జట్లు పాల్గొంటాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్‌లు నిర్వహించే ఛాన్స్ ఉంది. భారీ ఆదాయం తెచ్చే మ్యాచ్‌లు : భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌లు ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక ఆదాయాన్ని ఇచ్చే పోటీలు. లాంటి గవర్నింగ్ బాడీలకు ఈ మ్యాచ్‌లు చాలా కీలకం. భారత్‌కు ఆర్థికంగా పెద్దగా ప్రభావం లేకపోయినా, ఇతర బోర్డులకు మాత్రం ఇవి ప్రధాన ఆదాయ వనరులు. అందుకే గ్లోబల్ ఈవెంట్లలో భారత్- పాక్ పోటీలు నిర్వహించడానికే బోర్డులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి.



## వీడ్కోలు మ్యాచ్‌లో గర్జించిన

# ఆండ్రీ రస్సెల్

వెస్టిండీస్ దిగ్గజ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్‌లో కూడా బ్యాట్ విధ్వంసం సృష్టించింది. తన కెరీర్‌లో ఎన్నో తుఫాన్ ఇన్నింగ్స్‌లు ఆడిన రస్సెల్, ఆస్ట్రేలియాతో జరిగిన ఈ మ్యాచ్‌లో కంగారూ బౌలర్లను ఉతికారేశాడు. డేంజరస్ బ్యాటింగ్‌కు పేరుగాంచిన రస్సెల్.. తన పవర్ హిట్టింగ్‌ను మరోసారి ప్రదర్శించి సిక్సర్లు బాదేశాడు. అయితే, రస్సెల్ విజయంతో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకలేకపోయాడు. ఎందుకంటే ఆస్ట్రేలియా వెస్టిండీస్‌తో జరిగిన ఈ రెండవ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ను 8 వికెట్ల తేడాతో గెలుచుకుని సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో రెండో మ్యాచ్ తన అంతర్జాతీయ కెరీర్‌లో చివరి మ్యాచ్ అని ఆండ్రీ రస్సెల్ ఇప్పటికే ప్రకటించాడు. ఈ మ్యాచ్‌లో, వెస్టిండీస్ జట్టులో సగం మంది 98 పరుగుల వద్ద పెవిలియన్‌కు తిరిగి వచ్చినప్పుడు రస్సెల్ క్రీజులోకి వచ్చాడు. రస్సెల్ వచ్చిన వెంటనే, అతను తన బలాన్ని ప్రదర్శించి ఫోర్లు, సిక్సర్లు కొట్టడం ప్రారంభించాడు. అయితే, సెంచరీ వైపు వేగంగా కదులుతున్న రస్సెల్ నాథన్ ఎల్లిస్ ఉచ్చులో చిక్కుకుని అవుట్ అయ్యాడు. రస్సెల్ 15 బంతుల్లో 36 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో నాలుగు సిక్సర్లు, రెండు ఫోర్లు ఉన్నాయి. వెస్టిండీస్ జమైకాలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో గెలిచింది. టాస్ ఓడిన తర్వాత, ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 8 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా, ఆస్ట్రేలియా జట్టు దూకుడుగా బ్యాటింగ్ చేసి కేవలం 15.2 ఓవర్లలోనే విజయం సాధించింది. ఆ జట్టు గ్లెన్ మాక్స్‌వెల్ (12), కెప్టెన్ మిచెల్ మార్ష్ (21) వికెట్లను 42 పరుగులకే కోల్పోయింది. ఆ తర్వాత, జోష్ ఇంగ్లిస్ (33 బంతుల్లో 5 సిక్సర్లు, 7 ఫోర్లతో 78 పరుగులు), కామెరాన్ గ్రీన్ (32 బంతుల్లో 56 పరుగులు)తో కలిసి మూడో వికెట్‌కు 131 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఆస్ట్రేలియాకు 28 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందించారు. తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన రస్సెల్‌కు మ్యాచ్ ప్రారంభానికి ముందు అతని సహచరులు మరియు , ఆస్ట్రేలియా ఆటగాళ్లు 'గార్డ్ ఆఫ్ హానర్' ఇచ్చారు. వెస్టిండీస్ క్రికెట్ బోర్డు తన అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్‌లో ఈ వీడియోను కూడా పోస్ట్ చేసింది. దీంతో పాటు గిటార్ తీగలతో కూడిన బ్యాట్‌ను బహుమతిగా ఇచ్చారు. అభిమానులు, జట్టు సభ్యులు, సహోద్యోగుల గౌరవం, ప్రేమకు రస్సెల్ తన కృతజ్ఞతలు తెలిపారు.

# పంత్‌కు 6 వారాల రెస్ట్..

## • పంత్ స్థానంలో ఇషాన్‌కు చోటు!

ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ ఆడుతున్న భారత్‌ను గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్‌రెడ్డి గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరంకాగా పంత్ కూడా అదే జాబితాలో చేరాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్ తొలిరోజు వోక్స్ వేసిన ఫుల్ లెంగ్త్ బంతిని రివర్స్ స్వీప్ ఆడేందుకు విఫలయత్నం చేసి పంత్ గాయపడ్డాడు. బ్యాట్‌కు తగిలిన తర్వాత బంతి కుడి పాదానికి బలంగా తాకడంతో గాయమైంది. పాదం బాగా వాయడంతోపాటు రక్తస్రావం కూడా జరిగింది. దీంతో పంత్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. నడవలేని పరిస్థితుల్లో గోల్ఫ్‌కార్ట్‌లో పెవిలియన్‌కు తరలించారు. పంత్ 6 వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఈ టెస్టు సిరీస్‌లో పంత్ స్థానాన్ని ఇషాన్ కిషన్‌తో భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. బంతి పంత్ కాలుకు బలంగా తాకడంతో కాలు వాపు రావడంతోపాటు రక్త స్రావం కూడా జరిగింది. వెంటనే ఫిజియోలు మైదానంలోకి వచ్చి పంత్ గాయాన్ని పరిశీలించారు. తీవ్రత పెద్దది కావడంతో అతడిని గోల్ఫ్ కార్ట్‌లో పెవిలియన్‌కు తరలించారు. దీంతో పంత్ ఇన్నింగ్స్ మధ్యలోనే రిటైర్ హర్ట్‌గా వెనుదిరగాల్సి వచ్చింది. పంత్ క్రీజును వీడిన సమయంలో 48 బంతుల్లో 37 పరుగులు చేశాడు. పంత్ గాయం టీమ్‌ఇండియాకు పెద్ద ఎదురు దెబ్బగా మారనుంది. అతడు బ్యాటింగ్‌కు రాకపోతే భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లతోనే ఆడాల్సి ఉంది. ఇది జట్టుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ కీలక వ్యాఖ్యలు చేసింది. జట్టుకు అవసరమైతే పంత్ బ్యాటింగ్‌కు దిగుతాడని బీసీసీఐ తాజాగా పేర్కొంది. ఇక బ్యాటింగ్ తర్వాత పంత్ డగౌట్‌కే పరిమితం అవుతాడు. అతడి స్థానంలో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ కొనసాగిస్తాడు. ఈ మ్యాచ్‌లో పంత్‌కు తాను రివర్స్ స్వీప్ షాట్ ప్రయత్నించినప్పుడే గాయపడ్డాడు. దీనిపై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ రికీ పాంటింగ్ స్పందించాడు. అతడికి సీరియస్ ఇంజ్యూరీ కాకుంటే బాగుండు అని కోరాడు. కాలు క్రాక్ రావడం లేదా విరగడం వంటిది జరగకూడదని ఆశించాడు. అదే క్రమంలో పంత్ ఈ విధంగా ఇంకెప్పుడు రివర్స్ స్వీప్ ఆడవద్దని అన్నాడు. ఒకవేళ పంత్ దూరమైతే భారత్‌కు పెద్ద దెబ్బ పడినట్లే అని పాంటింగ్ పేర్కొన్నాడు.



## అరంగేట్రం కోసం అభిమన్యు ఈశ్వరన్

# ఎదురుచూపులు

భారత క్రికెట్‌లో ప్రతిభకు కొదవ లేదు. ప్రతి సంవత్సరం, దేశంలోని ప్రతి మూల నుంచి వర్ధమాన తారలు రంజీ ట్రోఫీ, దులీప్ ట్రోఫీ, ఇరానీ కప్, ఇండియా ఏ వంటి వేదికలపై తమను తాము నిరూపించుకుంటున్నారు. కానీ, జాతీయ జట్టులో స్థానం సంపాదించే విషయానికి వస్తే, చాలా మంది ఆటగాళ్ల కృషి, సెలెక్టర్ల టేబుల్‌కు చేరే సమయానికి వృధా అవుతుంది. దీని కారణంగా, వారు జట్టులో తమ స్థానం కోసం చాలా కాలం వేచి ఉండాల్సి వస్తుంది. కానీ ఈలోగా, జట్టులో భాగమైన తర్వాత కూడా భారత్ తరపున ఆడలేకపోతున్న కొంతమంది ఆటగాళ్ళు ఉన్నారు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ చాలా కాలంగా విస్మరిస్తున్న టీం ఇండియా క్రికెటర్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. 37 సెంచరీలు, 12000 కంటే ఎక్కువ పరుగులు చేసినప్పటికీ, అతను ఇంకా అరంగేట్రం చేయలేకపోతున్నాడు. భారత క్రికెట్ కారిడార్లలో ప్రతిభ పుష్కలంగా ఉంది. దేశీయ క్రికెట్‌లో, బౌలర్లు, బ్యాటర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. సెలెక్టర్ల దృష్టిని అలాగే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. కానీ, ఈ ఆటగాళ్లలో కొంతమంది మాత్రమే టీమ్ ఇండియాలో చోటు సంపాదించడంలో విజయం సాధిస్తున్నారు. కానీ ఈలోగా, జట్టులోకి వచ్చినప్పటికీ, అరంగేట్రం చేసే అవకాశం లభించని చాలా మంది ఆటగాళ్ళు కూడా వెలుగులోకి వస్తున్నారు. స్టార్ బ్యాట్స్‌మన్ అభిమన్యు ఈశ్వరన్ విషయంలో కూడా ఇప్పుడు ఇలాంటిదే జరుగుతోంది. 29 ఏళ్ల ఈ ఆటగాడు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో బాగా రాణించడం ద్వారా తన బ్యాటింగ్ నైపుణ్యాన్ని నిరూపించుకున్నాడు. అయినప్పటికీ, అతను ఇంకా టీం ఇండియా తరపున అరంగేట్రం చేయలేదు. 2013లో తన క్రికెట్ కెరీర్‌ను ప్రారంభించిన అభిమన్యు ఈశ్వరన్‌కు టీమ్ ఇండియాలో చాలాసార్లు అవకాశం లభించింది. కానీ, ప్రతిసారీ అతను ప్లేయింగ్ ఎలెవెన్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. ప్రస్తుతం, అతను ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టుతో ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్నాడు. అక్కడ అతను బెంచ్‌లోనే కనినపిస్తున్నాడు. దీని కారణంగా, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, జట్టు మేనేజ్‌మెంట్ నిర్ణయాలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అభిమన్యు ఈశ్వరన్ బెంగాల్ తరపున 103 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 177 ఇన్నింగ్స్‌ల్లో 48.70 సగటుతో 7841 పరుగులు చేశాడు. ఇందులో 27 సెంచరీలు ఉన్నాయి. 89 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో, అతను 9 సెంచరీలతో 3857 పరుగులు చేశాడు. 34 టి20 మ్యాచ్‌ల్లో 976 పరుగులు చేశాడు. ఈ విధంగా, అతను తన దేశీయ క్రికెట్ కెరీర్‌లో 12000 కంటే ఎక్కువ పరుగులు పూర్తి చేశాడు. అభిమన్యు ఈశ్వరన్ వయసు ప్రస్తుతం 29 సంవత్సరాలు, అంటే అతని టెస్ట్ కెరీర్‌కు ఇంకా 4-5 సంవత్సరాలు మిగిలి ఉన్నాయని గమనించాలి. యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్ వంటి యువ బ్యాటర్లు దూకుడు శైలితో సెలెక్టర్లను ఆకట్టుకున్నారు. ఇది కాకుండా, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ వంటి అనుభవజ్ఞులైన బ్యాటర్లు కూడా జట్టులో ఉన్నారు. ఈ ఆటగాళ్ల ఉనికి అభిమన్యు ఈశ్వరన్ జట్టులో చోటు సంపాదించడం అంత సులభం కావడ ం లేదు. ఇటువంటి పరిస్థితిలో, అతను అరంగేట్రం చేయకుండానే రిటైర్మెంట్ ప్రకటించాల్సి రావొచ్చు.



## చరిత్ర సృష్టించిన

# 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్

భారత యువ చెస్ క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుని చరిత్ర సృష్టించింది. ఆమె సెమీఫైనల్ మ్యాచ్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ తాన్ ఝోంగీని 1.5-0.5 తేడాతో ఓడించింది. ఈ టోర్నమెంట్ చరిత్రలో ఫైనల్‌కు చేరిన మొదటి భారతీయ మహిళగా దివ్య దేశ్‌ముఖ్ చరిత్ర సృష్టించింది. ఈ విజయంతో ఆమె తన మొదటి గ్రాండ్ మాస్టర్ నార్మ్‌ను కూడా సాధించింది. 19 ఏళ్ల దివ్య తెల్లపావులతో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. దీంతో పాటు ఆమె 2026 మహిళల క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. ప్రపంచ నంబర్ 18 అయిన దివ్య మొదటి సెమీఫైనల్‌లో నల్లపావులతో ఆడి డ్రా చేసుకుంది. రెండో గేమ్‌లో ఆమెకు తెల్లపావులతో ఆడటం ప్రయోజనకరంగా మారింది. ఆమె మిడ్ గేమ్‌లో తాన్ ఝోంగీ చేసిన తప్పులను సొమ్ముగా మార్చుకుంది. దివ్య తన నైపుణ్యాన్ని విజయంగా మార్చుకుంది. ఈ గెలుపు భారత మహిళా చెస్‌కు గొప్ప విజయం. ఇదిలా ఉండగా.. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి రెండో సెమీఫైనల్ చైనాకు చెందిన లీ టింగీతో డ్రా అయింది. ఇప్పుడు ఆమె టై-బ్రేక్ ఆడవలసి ఉంటుంది. హంపికి తెల్లపావులు ఉన్నప్పటికీ, ఆమె లీ టింగ్జీ బలమైన రక్షణను ఛేదించలేకపోయింది. ఇప్పుడు ఈ ఇద్దరు క్రీడాకారిణులు గురువారం రాపిడ్, బ్లిట్జ్ టై-బ్రేక్ గేమ్స్ ఆడతారు. దీని ద్వారా ఫైనల్‌లో రెండో స్థానం ఎవరికి లభిస్తుందో తెలుస్తుంది. ఈ టోర్నమెంట్ సెమీఫైనల్స్‌లో ఇద్దరు భారతీయ క్రీడాకారిణులు ఉన్నారు. దివ్య దేశ్‌ముఖ్ ఫైనల్‌కు చేరుకునే క్రమంలో అనేక గొప్ప క్రీడాకారిణులు ఓడించింది. దివ్య నిర్భయంగా, దూకుడుగా చెస్ ఆడింది. తాన్ ఝోంగీ తన బలమైన ఆటతీరుకు ప్రసిద్ధి చెందింది. దివ్య ఆమెను ఓడించి మహిళా చెస్‌లో తాను ఒక కొత్త స్టార్ అని నిరూపించుకుంది.



## మళ్లీ ఎప్పుడూ ఇలాంటి

# రిస్కీ షాట్స్ ఆడకు

### - పంత్‌కు రికీ పాంటింగ్ విలువైన సలహా

ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో రివర్స్ స్వీప్ షాట్ ఆడబోయి తీవ్రంగా గాయపడిన టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్‌కు ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ రికీ పాంటింగ్ విలువైన సలహా ఇచ్చాడు. మళ్లీ ఎప్పుడూ ఇలాంటి రిస్కీ షాట్స్ ఆడవద్దని సూచించాడు. మాంచెస్టర్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో పంత్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రిషభ్ పంత్ రివర్స్ స్వీప్ ఆడే ప్రయత్నం చేయగా.. బంతి నేరుగా అతని కుడి పాదానికి బలంగా తాకింది. దాంతో తీవ్ర గాయమై రక్త స్రావమైంది. రిషభ్ పంత్ గాయంపై స్పందించిన రికీ పాంటింగ్.. ఫ్రాక్చర్ కావద్దని కోరుకున్నాడు. పంత్ దూరమైతే టీమిండియా తీరని నష్టమని చెప్పాడు. 'నేల మీద పాదం పెట్టేందుకు రిషభ్ పంత్ అల్లాడిపోయాడు. గోల్ఫ్ కార్ట్ వచ్చేవరకూ దాదాపు ఆరు నిమిషాల పాటు చాలా ఇబ్బందిపడ్డాడు. బంతి తగిలిన వెంటనే అతని పాదం వాచిపోయింది. ఈ వాపే ఆందోళనకు గురిచేస్తోంది. పాదం ఎముక ఏమైనా విరిగిందా అనే సందేహం కలుగుతోంది. విరగడం లేదా ఫ్రాక్చర్ అయితే మాత్రం పంత్ ఈ మ్యాచ్‌కు దూరమైనట్లే. అలాకాకుండా ఉంటే మాత్రం పంత్‌ను వైద్య సిబ్బంది బ్యాటింగ్‌కు రెడీ చేస్తోంది. మళ్లీ ఎప్పుడూ ఇలాంటి రిస్కీ రివర్స్ స్వీప్ షాట్లను పంత్ ఆడదని ఆశిస్తున్నా. మ్యాచ్ పరిస్థితిని గమనిస్తే శార్దూల్ ఠాకూర్ మెరుగ్గానే బ్యాటింగ్ చేశాడు. కానీ పంత్ ఆడిన విధానం.. అతను తీసుకొచ్చే జోష్ టీమిండియాకు చాలా అవసరం. పంత్ క్రీజులో ఉంటే ప్రత్యర్థి ఆటగాళ్లపై ఒత్తిడి ఉంటుంది. భారత అభిమానులంతా పంత్ గాయం తీవ్రమైంది కాకూడదని కోరుకోవాలి. అతను దూరమైతే టీమిండియాకు తీవ్ర నష్టం జరుగుతుంది.'అని రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు. అయితే స్కానింగ్‌లో రిషభ్ పంత్ కుడి కాలి చిటికెన వేలుకు ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. దాంతో వైద్యులు అతనికి 6 వారాలా విశ్రాంతి తీసుకోవాలని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే పంత్ గాయంపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.



# పవన్ వీరవిహారం
# హరిహరవీరమల్లు




## ఆకట్టుకున్న పవన్ నటన

పవన్‌కల్యాణ్ సినిమా అంటే అభిమానులకే కాదు, బాక్సాఫీస్‌కూ అదో పెద్ద పండగే.సుదీర్ఘ విరామం తర్వాత పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా 'హరి హర వీరమల్లు' విడుదలయ్యింది. పవన్ కెరీర్‌లో నటిస్తున్న తొలి పీరియాడిక్ మూవీ కావడం, ఏపీ డిప్యూటీ– సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా పవన్ స్వయంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆ అంచనాలు పెరిగాయి. 16వ శతాబ్దంలో మొదలయ్యే కథ ఇది. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు దిల్లీ పీఠంపై కూర్చొని ఎన్నెన్నో దురాగతాలకి పాల్పడుతూ పాలన కొనసాగిస్తుంటాడు. మత మార్పిడి కోసం దేశ ప్రజలని బలవంతం చేస్తుంటాడు. అందుకు ఒప్పుకోకుండా హిందువులుగానే జీవించేవాళ్ల నుంచి జిజియా పన్ను వసూలు చేస్తుంటాడు. మరోపక్క ప్రజలు ఆకలితో అలమటిస్తున్నా, వాళ్లని పట్టించు కోకుండా దేశ సంపదని తెల్లదొరలు దోచుకెళ్తుంటారు. వాళ్లకు అనుకూలంగా కొద్దిమంది రాజులు, వాళ్ల అనుచరులు పనిచేస్తూ ఉంటారు. వాళ్లందరికీ వీర మల్లు (పవన్ కల్యాణ్) అంటే హడల్. పెద్దవాళ్ల దగ్గరున్న సంపదని దోపిడీ చేసి పేదలకి పంచిపెడుతుంటాడు. బందరు నుంచి హైదరాబాద్ నవాబ్ కుతుబ్ షాహీ దగ్గరకు తీసుకెళుతున్న వజ్రాలపై కన్నేస్తాడు వీరమల్లు. తన బలగంతో చార్మినార్ వరకూ వచ్చి మరీ వజ్రాల్ని కాజేస్తాడు. అతని వీరత్వం గురించి తెలుసుకున్న కుతుబ్ షాహీ దిల్లీలో ఔరంగజేబు సింహాసనం పై ఉన్న కోహినూర్ వజ్రాన్ని తీసుకొచ్చే బాధ్యతని అతడికి అప్పజెబుతాడు. ఏ కారణాలతో అందుకు వీరమల్లు ఒప్పుకున్నాడు?హైదరాబాద్ నుంచి దిల్లీకి వెళ్లే క్రమంలో ఆయనకి ఎదురైన పరిస్థితులు ఎలాంటివి అన్నదే సినిమా కథ. మొత్తంగా ఈ మూవీలో పవన్ వీరవిహారం చేశాడనే చెప్పాలి. ఈ కథలో పంచమి (నిధి అగర్వాల్) ఎవరు ఆమెకీ వీరమల్లుకూ సంబంధం ఏమిటి.శత్రుదుర్భేధ్యమైన ఔరంగజేబు సామ్రాజ్యంలోకి వీరమల్లు ఎలా వెళ్లాడనేది చిత్ర కథ. చారిత్రాత్మక నేపథ్యం కారణంగా ఈ కథకి అలాంటి ఇబ్బందేమీ కలగలేదు. ఇప్పుడు ఎక్కువగా మాట్లాడుకుంటున్న సనాతన ధర్మం నేపథ్యాన్ని ఇందులో బలంగా స్పృశించారు. రాబిన్‌హుడ్ తరహా కథానాయకుడి పాత్రతోనూ, అభిమానుల్లో పూనకాలు తెప్పించే ఎలివేషన్స్‌తోనూ... ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యే స్వధర్మం నేపథ్యంతోనూ తెరకెక్కడం ఈ సినిమాకి కలిసొచ్చాయి. కథానాయకుడు కోహినూర్ కోసం దిల్లీకి వెళ్లే క్రమంలో ఎదురయ్యే పరిస్థితులే ఇందులో కీలకం. వీరమల్లు పాత్రకు పవన్ జీవం పోశాడనే చెప్పాలి. ప్రథమార్ధంలో యాక్షన్ సీక్వెన్స్, పాటలు సినిమాకి ప్రధాన ఆకర్షణ. ముఖ్యంగా పోర్ట్‌లో ఫైట్, అందులో ఎలివేషన్స్ అభిమానులని మరింతగా అలరిస్తాయి. ఆ తర్వాత మల్లయోధులతో, కొనసాగింపుగా చార్మినార్ దగ్గర సాగే పోరాట సన్నివేశాలతోనూ, 'కొల్లగొట్టినాదిరో' పాటతోనూ ఫస్ట్ హాఫ్ సినిమా అంచనాలకి దీటు–గానే సాగుతుంది. విరామానికి ముందు కుతుబ్ షాహీ కోటలోని సన్నివేశాలు మరింతగా అలరించడంతోపాటు–, ద్వితీయార్ధంపై మరింతగా ఆసక్తిని రేకెత్తిస్తాయి. హరి హర వీర మల్లు పాత్రలో ఒదిగిపోయారు. వీరమల్లుగా ఆయన కనిపించిన విధానం, అందులో చూపించిన హీరోయిజం, ఆయన చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకి ప్రాణం పోశాయి. సుదీర్ఘకాలంపాటు– సినిమా సాగినా లుక్ పరంగా ఏమాత్రం వ్యత్యాసం కనిపించలేదు. క్రూరమృగాల నేపథ్యంలో వచ్చే సన్నివేశాల్లోనూ, సనాతన ధర్మం ఇతివృత్తంగా సాగే సన్నివేశాల్లో ఆయన భావజాలమే కనిపిస్తుంది. నిధి అగర్వాల్ పంచమి పాత్రలో ఆకట్టుకుంటుంది. కొల్లగొట్టినాదిరో, తార తార పాటల్లో మరింత అందంగా కనిపించింది. ఆమె లుక్‌లో కూడా తేడాలేమీ కనిపించలేదు. ఔరంగజేబు పాత్రలో బాబీ దేవోల్ కనిపించిన తీరు ఆకట్టుకుంటుంది. అయితే ప్రథమార్ధంలో కనిపించినంత బలంగా ద్వితీయార్ధంలో ఆ పాత్రని చూపించలేకపోయారు. దివంగత నటుడు కోట శ్రీనివాసరావు చిన్న పాత్రలో మెరుస్తారు. మురళీశర్మ, సచిన్ ఖేడ్కర్, సత్యరాజ్ తదితరులు అలవా–టైన పాత్రల్లో కనిపిస్తారు. సునీల్, నాజర్, సుబ్బరాజు, అయ్యప్ప శర్మ, కబీర్ దుహాన్ సింగ్ తదితరులు పవన్‌కల్యాణ్ జట్టుగా కనిపిస్తారు. అనసూయ, పూజిత పొన్నాడ ఓ పాటలో సందడి చేస్తారు. సాంకేతిక విభాగాల్లో కీరవాణి సంగీతం ప్రధానం. నేపథ్య సంగీతంతో సినిమాకి ప్రాణం పోశారు. సంగీతంతోనే హీరోయిజాన్ని పతాక స్థాయిలో నిలబెట్టారు. 'జనం మెచ్చే సైనికుడు అవుతాడు... జనసైనికుడు అవుతాడు', 'పాలించేవారి పాదాలే కాదు, తల కూడా కనిపించాలి' అంటూ పవన్ రాజకీయ జీవితం, ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఇందులో మాటలు రాశారు సాయిమాధవ్ బుర్రా అండ్ కో. మొత్తంగా పవన్ అభిమానులు కోరుకున్న విధంగా చిత్రం ఉందనడంలో సందేహం లేదు.

## చిన్న సినిమా సైయారా ...పెద్ద విజయం



బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై రికార్డులు సృష్టిస్తుంది సైయారా చిత్రం. ప్రేక్షకుల అంచనాలకు మించి ఈ చిత్రం వారం రోజుల్లోనే ఏకంగా రూ.150 కోట్ల భారీ వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద సంచలనం క్రియేట్ చేస్తుంది. సాధారణంగా భారీ బడ్జెట్‌తో, పెద్ద స్టార్లతో తెరకెక్కే చిత్రాలు మాత్రమే ఈ స్థాయిలో వసూళ్లను సాధిస్తుంటాయి. అయితే, 'సైయారా' చిత్రం కంటెంట్ బలంగా ఉంటే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాలను నమోదు చేయగలవని మరోసారి నిరూపించింది. ఆషికి 2, ఎక్ విలన్, ఆవరాపన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంతో ఆహాన్ పాండే, అనిత్ పడ్డా బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఎటు–వంటి మౌత్‌టాక్ లేకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. తొలిరోజే రూ.21 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.24 కోట్లు–, మూడో రోజు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక ఈ చిత్రం విడుదలైన ఆరు రోజులకే రూ.150 కోట్ల వసూళ్లను సాధించినట్లు– చిత్రబృందం ప్రకటించింది. దీంతో చాలా రోజుల తర్వాత బాలీవుడ్‌కి మంచి హిట్ వచ్చిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 'సైయారా' టీ–మ్ ఈ అనూహ్య విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది.

## లాజిక్ లేకుండా పాత్రలు ఎంచుకోను

### పుష్ప ఫేమ్ ఫహాద్ ఫాజిల్



డిఫరెంట్ క్యారెక్టర్లు ఎంచుకుంటు–.. వరుస విజయాలతో తనదైన ముద్ర వేసుకున్న మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్. 'పుష్ప' మూవీతో తెలుగు ప్రేక్షకులో కూడా తిరుగులేని గుర్తింపు సంపాదించుకున్నారు. ఇక ఇప్పుడు వడివేలుతో కలిసి నటించిన కామెడీ థ్రిల్లర్ 'మారీశన్' చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు. జూలై 25న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఫహాద్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన పాత్రల ఎంపిక వెనక గల ఆలోచనల గురించి చెబుతూ.. 'ఏ పాత్ర అయినా లాజిక్ లేకుండా ఎంచుకోను. గతేడాది విడుదలైన 'వేట్టయన్' సినిమాలో నేను తొలుత ఎ÷–లాన్ చేసిన క్యారెక్టర్ కాకుండా, స్వయంగా 'ప్యాట్రిక్ అలియాస్ బ్యాటరీ' అనే పాత్రను ఎంపిక చేసుకున్న. ఆ నిర్ణయం వల్ల దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ స్క్రిప్ట్‌లో కొన్ని మార్పులు చేశారు. మనకు గుర్తింపు రావాలంటే పాత్ర ఎంపికలో లాజిక్ చాలా ఇంపార్టెంట్. ఇక వ్యక్తిగతంగా చెప్పాలి అంటే నేను సోషల్ మీడియా కు పూర్తిగా దూరం.


## నటుడు రాజీవ్ కనకాలకు
## రాచకొండ పోలీసుల నోటీసులు



నటుడు రాజీవ్ కనకాల భూ లావాదేవీ వివాదంలో ఇరుక్కున్నారు. ఈ వ్యవహారంలో రాచకొండ పోలీసులు ఆయనకు నోటీసులు ఇచ్చారు. మరోవైపు అదే కేసులో సినీ నిర్మాత విజయ్ చౌదరిపై హయత్‌నగర్ పీఎస్‌లో కేసు నమోదైంది.

పూర్తి వివరాలలోకి వెళితే ... హైదరాబాద్ శివారులోని పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ, పసుమాముల రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 421 వెంచర్‌లో రాజీవ్ కనకాలకు ఓ ఫ్లాట్ ఉంది. ఈ ఫ్లాట్‌ను ఆయన కొన్ని నెలల క్రితం విజయ్ చౌదరికి విక్రయించారు. అధికారిక రిజిస్ట్రేషన్ కూడా జరిగినట్లు తెలుస్తోంది.అయితే, విజయ్ చౌదరి అదే ఫ్లాట్‌ను ఎల్బీనగర్‌కు చెందిన శ్రవణ్ రెడ్డి అనే వ్యక్తికి రూ. 70 లక్షలకు విక్రయించారు. కానీ, ఆ తర్వాత అసలు సమస్య మొదలైంది. ఇటీవల శ్రవణ్ రెడ్డి తన ఫ్లాట్‌ను పరిశీలించేందుకు వెళ్లినప్పుడు, సదరు ఫ్లాట్ ఎక్కడా కనిపించకపోవడం, ఆ స్థలంలో ఆనవాళ్లు లేకపోవడం గమనించారు. తనను నకిలీ స్థలంతో మోసగించారన్న అనుమానంతో విజయ్ చౌదరిని సంప్రదించారు.

అయితే, దీనిపై వివాదం నడుస్తోందని, ఏదైనా ఉంటే కూర్చొని మాట్లాడుకుందామని చెప్పి తప్పించుకున్నాడని సమాచారం. గట్టిగా అడిగితే అంతు చూస్తానని బెదిరించినట్లు శ్రవణ్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు విజయ్ చౌదరిపై కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ముందుగా స్థలాన్ని విక్రయించిన రాజీవ్ కనకాల పాత్రను పరిశీలించేందుకు ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఈ ఫ్లాట్ లావాదేవీలో రాజీవ్ పాత్రపై స్పష్టత రావాల్సి ఉంది.



## టైగర్ డాన్స్ కు హృతిక్ సైతం ఫిదా!

బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్..టాలీవుడ్ స్టార్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో ఆయాన్ ముఖర్జీ దర్శకత్వంలో %–%వార్ 2%–% తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే టాకీ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం తారక్–హృతిక్ మధ్య ఓ పాట చిత్రీకరిస్తున్నారు. ఈ పాట ఎలా ఉంటుందో? అంచనాలు ఇప్పటికే పీక్స్ కు చేరాయి. నాటు నాటు రేంజ్ లో ఇద్దరు పోటీ పడే పాటగా హైలైట్ అవుతుంది. ఈపాట కోసం ఇద్దరు కలిసి రిహార్సల్స్ చేసారు. తాజాగా ఈ పాటకు సంబంధించిన పీడ్ బ్యాక్ బయటకు వస్తోంది. ఈ పాటలో తారక్ డాన్స్ చూసి హృతిక్ ప్రశంసించకుండా ఉండలేకపోయాడుట. తారక్ డాన్స్ మూవ్ మెంట్స్ చూసి హృతిక్ కూడా ఫిదా అయ్యాడుట. ఆన్ సెట్స్ లో ఈ పాటను లైవ్ లో వీక్షించిన వారు ఓ అగ్ని గా పేర్కొంటున్నారు. ఇద్దరి మధ్య డాన్స్ పోరు అగ్ని వర్షం కురిసినట్లే ఉందిట. ఇద్దరు ఎంతో పోటా పోటీగా కలిసి పని చేసినట్లు చెబుతున్నారు. ఎన్టీఆర్ ఎనర్జీ , గ్రేస్ ,పవర్–ప్యాక్డ్ డ్యాన్స్ స్టెప్స్ తో వావ్ అనిపించేలా చేసాడంటున్నారు. హృతిక్ లాంటి డాన్సు దిగ్గజంతోనే ప్రశంస అంటే చిన్న విషయమా? సెట్‌లో ఎన్టీఆర్‌ను ప్రశంసిస్తూ, అతని కదలికలు అద్భుతంగా ఉన్నాయని హృతిక్ అన్నాడుట. అభిమానులకు ఈ పాట గొప్ప విజువల్ ట్రీట్ గా నిలుస్తుందంటున్నారు. ఇప్పటికే ఈ పాట చిత్రీకరణ కూడా పూర్తయింది. దాదాపు వారం రోజుల పాటు చిత్రీకరించారు. ఈ పాట కోసం యశ్ రాజ్ స్టూడియోలో ప్రత్యేకంగా కోట్లాది రూపాయలు వెచ్చించి భారీ సెట్ వేసారు. అందులోనే పాట చిత్రీకరించారు. ఇందులో తారక్ విలన్ పాత్ర పోషిస్తున్నాడు. హీరో పాత్రకు ధీటుగా ఈ రోల్ ఉంటుంది. ఇద్దరి మధ్య దెబ్బలాట హైలైట్ గా ఉంటుందని నిర్మాత నాగవంశీ రివీల్ చేసిన సంగతి తెలిసిందే. ఆ సీన్ చూసే సినిమా రైట్స్ తాను తీసుకున్నట్లు రివీల్ చేసారు. భారీ ఎత్తున సినిమా ఆగస్టులో రిలీజ్ అవుతుంది. ఆగస్టు తొలివారం నుంచే ప్రచారం పనులు మొదలవుతాయి.